RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 135 | బుధవారం 23 సెప్టెంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

12 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల

షెడ్యూల్ విడుదల.. పూర్తి వివరాలు ఇవే..

రాజ్యసభలో ఖాళీ కానున్న 12 స్థానాలకు ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇందులో ఉత్తరప్రదేశ్‌లో 10, ఉత్తరాఖండ్‌లో ఒక రాజ్యసభ స్థానానికి ద్వైవార్షిక ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో ఖాళీ అయిన మరో స్థానానికి ఉపఎన్నిక నిర్వహించనున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని రాజ్యసభ స్థానం రుక్మిణి మల్లిక్ రాజీనామాతో 2026 జులై 16న ఖాళీ అయింది. ఈ స్థానానికీ ఇదే షెడ్యూల్ ప్రకారం ఉపఎన్నిక జరగనుంది.

2

కావేరి వివాదంపై సుప్రీంకోర్టు

కీలక తీర్పు

కావేరి జలాల వివాదంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు చెప్పింది. కర్ణాటకకు 70 టీఎంసీల నీటిని అదనంగా కేటాయించాలని కోరుతూ దాఖలైన రిట్ పిటిషన్‌ను కొట్టివేసింది. ప్రైవేట్ సొసైటీల పిటిషన్లు చెల్లవన్న సుప్రీంకోర్టు.. అంతర్రాష్ట్ర నీటి వివాదాల్లో మూడో వ్యక్తులు లేదా సొసైటీలు జోక్యం చేసుకోలేవని స్పష్టం చేసింది. సొసైటీల పిటిషన్లను విచారిస్తూ పోతే వివాదాలు ముగియవని సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. కావేరి జలాలపై తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఇప్పటికే చట్టపరంగా పోరాడుతున్నాయని గుర్తుచేసింది. రెండు రాష్ట్రాల నదీ జలాల వివాదంలో ప్రైవేట్ సొసైటీలకు స్థానం లేదని తేల్చి చెప్పింది. నదీ జలాల కేటాయింపులపై సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకే మాట్లాడే హక్కు ఉంటుందని పునరుద్ఘాటించింది.

2

2

యూపీఐ

పేమెంట్స్‌పై కేంద్రం క్లారిటీ

యూపీఐ (ఖూ×) లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (వీణ=) విధింపునకు సంబంధించిన ప్రచారంపై కేంద్రం మంగళవారం స్పష్టత ఇచ్చింది. దీనిపై అపోహలు వద్దని వెల్లడించింది. చిన్న వ్యాపారులపై అదనపు భారం ఉండదని తెలిపింది. రూ. 2 వేల వరకు ఉన్న యూపీఐ మర్చంట్ పేమెంట్స్‌కు ఎండీఆర్ పూర్తిగా జీరో అని పేర్కొంది. ఈ నేపథ్యంలో జీఎస్టీ భారం కూడా ఉండదని స్పష్టం చేసింది. ప్రభుత్వం ప్రకారం 96 శాతానికిపైగా రూ.2 వేల లోపే.. మెజారిటీ డిజిటల్ చెల్లింపులకు వీణ= వర్తించదని వెల్లడించింది.

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం అమలుపై

ఉన్నతస్థాయి సమావేశం

2 లో..

హాజరయిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి

సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం 1989 అమలుపై రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం. జరిగింది. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు తోట లక్ష్మీకాంతరావు, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేల్, మట్టా రాగమయి, వెడ్మ బొజ్జు, మురళి నాయక్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సివి ఆనంద్, ఎస్సీ ఎస్టీ కమిషన్స్ చైర్మన్లు, సభ్యులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

కొత్త పెన్షన్లపై మంత్రి సీతక్క కీలక

ఆదేశాలు.. దసరాకు ముందే పంపిణీ!

2

తెలంగాణలో కొత్త పెన్షన్లపై మంత్రి సీతక్క కీలక ఆదేశాలు జారీ చేశారు. అక్టోబర్‌లో కొత్త పెన్షన్ల ప్రారంభానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దసరా పండుగకు ముందే అర్హులైన లబ్ధిదారులకు కొత్త పెన్షన్లు అందేలా చూడాలని సూచించారు. క్షేత్రస్థాయి వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

2

జూబ్లీహిల్స్ సీఐకి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట..

సీఎం రేవంత్ చేతకానితనం వల్లే

ఆదిలాబాద్ రిమ్స్ ప్రమాదం: కేటీఆర్..

2

ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రి ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించి ముగ్గురు చిన్నారులు మృతిచెందడం అత్యంత బాధా కరమని ఆయన అన్నారు. ఈ ప్రమాదంలో మరో 23 మంది చిన్నారులు గాయపడ్డారని, వారికి వెంటనే మెరుగైన చికిత్స అందించి ప్రాణాలు కాపాడాలని పేర్కొన్నారు.

ఆ నోటీసులకు కారణం ఏంటి.. ఈసీకి సుప్రీం ప్రశ్న

ఢిల్లీ సర్ ప్రక్రియలో భాగంగా లాజికల్ డిస్క్రిపెన్సీస్ కేటగిరీ కింద ఓటర్లకు జారీ చేస్తున్న నోటీసులపై సుప్రీం కోర్టు ఈసీపై పలు ప్రశ్నలు సంధించింది. ఏ ప్రాతిపదికన ఈ నోటీసులు జారీ చేస్తున్నారని ఈసీని ప్రశ్నించింది.

2



కవిత సమరశంఖం

2

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ లో కవిత సమర శంఖం పూరించారు. ఆదివారం కొడంగల్ వేదికగా జరిగిన పాంచ జన్య సంకల్ప సభలో కవిత ఓపెన్ గా మాట్లాడారు. ఎటువంటి ఫిల్టర్లు లేకుండా తన అభిప్రాయాన్ని.. మొహమాటం లేకుండా చెప్పేశారు.నేను వాళ్ళు వదిలిన బాణం.. వీళ్ళు వదిన బాణం కాదు.

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం అమలుపై ఉన్నతస్థాయి సమావేశం

హాజరయిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్ అన్వేషనేత్రం ప్రతినిధి

సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం 1989 అమలుపై రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం. జరిగింది. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు తోట లక్ష్మీకాంతరావు, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేల్, మట్టా రాగమయి, వెడ్మ బొజ్జు, మురళి నాయక్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సివి ఆనంద్, ఎస్సీ ఎస్టీ కమిషన్స్ చైర్మన్లు, సభ్యులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2013 ఫిబ్రవరి 11న అప్పటి ముఖ్యమంత్రి అధ్యక్షతన చట్టం అమలుపై స్టేట్ లెవల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి అధ్యక్షతన స్టేట్ లెవల్ హైపవర్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరగడం ఇదే తొలిసారి. రాష్ట్రంలో చట్టం అమలు, నమోదైన కేసులు, దర్యాప్తు, విచారణ, కేసుల పరిష్కారం, బాధితులకు అందుతున్న సహాయం, పునరావాసంపై సమీక్షలో చర్చ జరిగింది. చట్టంపై అవగాహన కార్యక్రమాలు, కేసుల విచారణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టులు, మొబైల్ కోర్టుల పనితీరుపై చర్చ జరిగింది.

12 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల.. పూర్తి వివరాలు ఇవే..

ఢిల్లీ:

రాజ్యసభలో ఖాళీ కానున్న 12 స్థానాలకు ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇందులో ఉత్తరప్రదేశ్‌లో 10, ఉత్తరాఖండ్‌లో ఒక రాజ్యసభ స్థానానికి ద్వైవార్షిక ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో ఖాళీ అయిన మరో స్థానానికి ఉపఎన్నిక నిర్వహించనున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని రాజ్యసభ స్థానం రుక్మిణి మల్లిక్ రాజీనామాతో 2026 జులై 16న ఖాళీ అయింది. ఈ స్థానానికీ ఇదే షెడ్యూల్ ప్రకారం ఉపఎన్నిక జరగనుంది.

ఎన్నికల షెడ్యూల్ ఇదే..

ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను సెప్టెంబర్ 29న విడుదల చేయనున్నారు. నామినేషన్ల దాఖలుకు అక్టోబర్ 6 చివరి తేదీగా ఈసీ నిర్ణయించింది. అక్టోబర్ 7న నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకునేందుకు అక్టోబర్ 9 వరకు గడువు ఇచ్చారు. అక్టోబర్ 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. మొత్తం ఎన్నికల ప్రక్రియను అక్టోబర్ 19లోపు పూర్తి చేయాలని ఈసీ నిర్ణయించింది.

బ్యాలెట్‌పై ప్రత్యేక నిబంధన..

రాజ్యసభ ఎన్నికల్లో బ్యాలెట్‌పై ప్రాధాన్యం గుర్తులను నమోదు చేసేందుకు రిటర్నింగ్ అధికారి అందించే నిర్దిష్ట వైలెట్ రంగు స్కెచ్ పెన్‌ను మాత్రమే ఉపయోగించాలని ఈసీ స్పష్టం చేసింది. ఇతర పెన్నులతో గుర్తులు వేయకూడదని పేర్కొంది. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా పరిశీలకులను నియమించి, మొత్తం ప్రక్రియను పర్యవేక్షించనున్నట్లు తెలిపింది.

ముగియనున్న పలువురు నేతల పదవీకాలం..

నవంబర్ 25తో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి సహా పలువురు రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. వీరిలో ఉత్తర ప్రదేశ్ నుంచి బీజేపీ నాయకులు అరుణ్ సింగ్, గీతా షాక్య, నీరజ్ శేఖర్, బ్రిజ్‌లాల్, బీఎల్ వర్మ, సీమా ద్వివేది, సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు రామ్ గోపాల్ యాదవ్, బీఎస్పీకి చెందిన రామ్జీ గౌతమ్ ఉన్నారు.

కావేరి వివాదంపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

ఇంటర్‌నెట్ డెస్క్:

కావేరి జలాల వివాదంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు చెప్పింది. కర్ణాటకకు 70 టీఎంసీల నీటిని అదనంగా కేటాయించాలని కోరుతూ దాఖలైన రిట్ పిటిషన్‌ను కొట్టివేసింది. ప్రైవేట్ సొసైటీల పిటిషన్లు చెల్లవన్న సుప్రీంకోర్టు.. అంతర్రాష్ట్ర నీటి వివాదాల్లో మూడో వ్యక్తులు లేదా సొసైటీలు జోక్యం చేసుకోలేవని స్పష్టం చేసింది. సొసైటీల పిటిషన్లను విచారిస్తూ పోతే వివాదాలు ముగియవని సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. కావేరి జలాలపై తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఇప్పటికే చట్టపరంగా పోరాడుతున్నాయని గుర్తుచేసింది. రెండు రాష్ట్రాల నదీ జలాల వివాదంలో ప్రైవేట్ సొసైటీలకు స్థానం లేదని తేల్చి చెప్పింది. నదీ జలాల కేటాయింపులపై సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకే మాట్లాడే హక్కు ఉంటుందని పునరుద్ఘాటించింది. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న కావేరి కేసుల నేపథ్యంలో కొత్త వ్యాజ్యాలకు తావులేదని సుప్రీంకోర్టు వెల్లడించింది. కాగా.. కర్ణాటక-తమిళనాడు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న కావేరీ జల వివాదంపై సుప్రీంకోర్టు గత నెల 24న కొన్ని కీలక సూచనలు చేసింది. కర్ణాటక నుంచి తమకు రావాల్సిన కావేరీ నీటి వాటా సక్రమంగా అందడం లేదంటూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ సమస్యపై ముందుగా కావేరీ జల నిర్వహణ ప్రాధికార సంస్థను ఆశ్రయించాలని తమిళనాడుకు సుప్రీంకోర్టు సూచించింది.

యూపీఐ పేమెంట్స్‌పై కేంద్రం క్లారిటీ

ఢిల్లీ,

యూపీఐ (ఖూ×) లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (వీణ=) విధింపునకు సంబంధించిన ప్రచారంపై కేంద్రం మంగళవారం స్పష్టత ఇచ్చింది. దీనిపై అపోహలు వద్దని వెల్లడించింది. చిన్న వ్యాపారులపై అదనపు భారం ఉండదని తెలిపింది. రూ. 2 వేల వరకు ఉన్న యూపీఐ మర్చంట్ పేమెంట్స్‌కు ఎండీఆర్ పూర్తిగా జీరో అని పేర్కొంది. ఈ నేపథ్యంలో జీఎస్టీ భారం కూడా ఉండదని స్పష్టం చేసింది. ప్రభుత్వం ప్రకారం 96 శాతానికిపైగా రూ.2 వేల లోపే.. మెజారిటీ డిజిటల్ చెల్లింపులకు వీణ= వర్తించదని వెల్లడించింది. వ్యాపారి చెల్లించిన జీఎస్టీను ఇన్ పుట్ ట్యాక్స్ క్రెడిట్‌గా.. అమ్మకాలపై చెల్లించాల్సిన +ూ నుంచి సర్దుబాటు చేసుకో వచ్చని కేంద్రం ఈ సందర్భంగా వివరణ ఇచ్చింది. నెలకు లక్ష రూపాయిల వరకు ఖూ× రసీదులు పొందే వ్యాపారులకు ఎండీఆర్ ఉండదని ప్రకటించింది. వారికి వీణ=పై +ూ సమస్య కూడా ఉండదని వివరించింది. ఖూ× చెల్లింపులు ఖరీదు అవుతాయన్న వాదనలు తప్పుదారి పట్టించేవేనని స్పష్టం చేసింది. దీని వల్ల మెజారిటీ లావాదేవీలు, చిన్న వ్యాపారులు ప్రభావితం కారని కేంద్రం వివరణ ఇచ్చింది.

కొత్త పెన్షన్లపై మంత్రి సీతక్క కీలక ఆదేశాలు.. దసరాకు ముందే పంపిణీ!

హైదరాబాద్,

తెలంగాణలో కొత్త పెన్షన్లపై మంత్రి సీతక్క కీలక ఆదేశాలు జారీ చేశారు. అక్టోబర్‌లో కొత్త పెన్షన్ల ప్రారంభానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దసరా పండుగకు ముందే అర్హులైన లబ్ధిదారులకు కొత్త పెన్షన్లు అందేలా చూడాలని సూచించారు. క్షేత్రస్థాయి వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ మేరకు సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్‌కు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఒంటరి మహిళలు, వితంతువులకు పూర్తి స్థాయిలో పెన్షన్లు అందజేయాలని మంత్రి సూచించారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ పెన్షన్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దసరా నాటికి కొత్త పెన్షన్ల పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

జూబ్లీహిల్స్ సీఐకి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట..

ఢిల్లీ,

మహిళపై లైంగిక వేధింపుల ఆరోపణలతో సస్పెన్షన్ వేటు పడిన జూబ్లీహిల్స్ సీఐ శ్రీనివాసులు రెడ్డికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. తదుపరి విచారణ వరకు శ్రీనివాసు రెడ్డిని అరెస్టు చేయవద్దని లేదా అతడిపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం ఈ కేసును జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్ మహదేవన్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా పై విధంగా హైదరాబాద్ నగర పోలీసులను ఆదేశించింది. అనంతరం ఈ కేసు విచారణను ధర్మాసనం వాయిదా వేసింది. ఓ మహిళను జూబ్లీహిల్స్ మాజీ స్టేషన్ హౌస్ ఆఫీసర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు రెడ్డి లైంగికంగా వేధించాడు. అంతేకాకుండా ఆమెను బ్లాక్‌మెయిల్ చేసి బలవంతంగా అబార్షన్ చేయించాడంటూ తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఇటీవల అతడిపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఈ నేపథ్యంలో అతడు ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాడు. అందుకు కోర్టు నిరాకరించింది. దీంతో తెలంగాణ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సీఐ శ్రీనివాసులు రెడ్డి సవాల్ చేశారు.

సీఎం రేవంత్ చేతకానితనం వల్లే ఆదిలాబాద్ రిమ్స్ ప్రమాదం: కేటీఆర్..

ఆదిలాబాద్ జిల్లా:

ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రి ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించి ముగ్గురు చిన్నారులు మృతిచెందడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు. ఈ ప్రమాదంలో మరో 23 మంది చిన్నారులు గాయపడ్డారని, వారికి వెంటనే మెరుగైన చికిత్స అందించి ప్రాణాలు కాపాడాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఘోర వైఫల్యం వల్లే ఇంత పెద్ద ప్రమాదం జరిగిందని మండిపడ్డారు. అభంశుభం తెలియని పిల్లలు అన్యాయంగా బలైపోయారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ప్రభుత్వ వైద్య రంగాన్ని రేవంత్ రెడ్డి పూర్తిగా విధ్వంసం చేశారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఈ సంఘటనకు ఆయనే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రిమ్స్ ఆస్పత్రిలో నెలకొన్న దుస్థితులపై అనేకసార్లు జిల్లా స్థాయి బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారని తెలిపారు. అయినా మొద్దు నిద్ర వీడని రేవంత్ సర్కార్‌లో కనీస చలనం కనిపించలేదన్నారు. అత్యంత పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిన పిల్లల వార్డులో ప్రభుత్వ పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని ఆరోపించారు. కనీస నిర్వహణ లేకపోవడం వల్లే ఈ దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందని కేటీఆర్ ఆగ్రహించారు. ఆదిలాబాద్ రిమ్స్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లోని పిల్లల వార్డులు, ఐసీయూలను వెంటనే నిపుణులతో తనిఖీ చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రేవంత్ సర్కార్ చేతకానితనం వల్ల పిల్లలను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రతి కుటుంబానికీ రూ.25లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని బీఆర్ఎస్ పార్టీ తరపున కేటీఆర్ డిమాండ్ చేశారు.

ఆదిలాబాద్ రిమ్స్ లో పెను విషాదం

చిన్నారుల వార్డులో ఏసీ పేలడంతో 5 రోజుల శిశువు మృతి

ఆందోళనకరంగా మరో 24 మంది చిన్నారుల పరిస్థితి

ముగ్గురు చిన్నారుల పరిస్థితి విషమం

అదిలాబాద్

జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రి ఎస్ఎన్సీయూ వార్డులో సోమవారం అర్ధరాత్రి షార్ట్సర్క్యూట్ ఘటన కలకలం రేపింది. చిన్నారుల వార్డులో ఏసీ పేలిపోయింది. దాంతో వార్డు అంతటా దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. భయాందోళనకు గురైన తల్లిదండ్రులు పిల్లలను తీసుకుని బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనలో 5 రోజుల శిశువు మృతి చెందగా మరో 24 మంది చిన్నారులను సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అప్రమత్తయిన ఆసుపత్రి సిబ్బంది విద్యుత్ సరఫరాను నిలిపివేసారు. చిన్నారులను పక్క వార్డుకు తరలించారు. అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు.

ఆ నోటీసులకు కారణం ఏంటి.. ఈసీకి సుప్రీం ప్రశ్న

ఇంటర్నెట్ డెస్క్:

ఢిల్లీ సర్ ప్రక్రియలో భాగంగా లాజికల్ డిస్క్రిపెన్సీస్ కేటగిరీ కింద ఓటర్లకు జారీ చేస్తున్న నోటీసులపై సుప్రీం కోర్టు ఈసీపై పలు ప్రశ్నలు సంధించింది. ఏ ప్రాతిపదికన ఈ నోటీసులు జారీ చేస్తున్నారని ఈసీని ప్రశ్నించింది. ఈ కేటగిరీపై స్పష్టత ఇవ్వాలని చెప్పింది. సర్ నోటీసులపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ దాఖలైన పిటిషన్లపై వివరణ ఇవ్వాలని ఈసీని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాలా బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. ఢిల్లీ సర్ ప్రక్రియ జరుగుతున్న తీరుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి. సర్ ప్రక్రియ కింద ఓటర్లకు జారీ చేస్తున్న నోటీసుల్లో స్పష్టమైన కారణాలు పేర్కొనట్లేదని పిటిషనర్ల తరపు న్యాయవాది ప్రశాంత్ భూషన్ పేర్కొన్నారు. ఏ ప్రాతిపదికన ఓటర్లకు లాజికల్ డిస్క్రిపెన్సీ కేటగిరీ కింద నోటీసులు జారీ చేస్తున్నారని ప్రశ్నించారు. ఓటర్ల నుంచి ఏయే పత్రాలు, వివరాలను ఈసీ ఆశిస్తున్నదో కూడా స్పష్టత లేదని అన్నారు. సాధారణ ఓటర్ల వద్ద పరిమితమైన డాక్యుమెంట్స్ మాత్రమే ఉంటాయని చెప్పారు. చాలామంది దగ్గర ప్రాథమిక వివరాలున్న ప్రధాన డాక్యుమెంట్‌గా ఆదార్ కార్డు మాత్రమే ఉంటోందని చెప్పారు. ఓటర్ నమోదు ప్రక్రియలో భాగంగా ప్రజలు అప్పటికే వయసు, నివాస ధ్రువీకరణ పత్రాలు సమర్పించిన నేపథ్యంలో మళ్లీ అదనపు వివరాల నిర్ధారణకు డాక్యుమెంట్స్ ఎందుకు సమర్పించాలని ప్రశ్నించారు. నివాసం మార్పు పేరిట ఇప్పటికే ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి అనేక మంది పేర్లు తొలగించారని చెప్పారు. ఇందుకు అనుసరించిన పద్ధతిపై సందేహాలు లేవనెత్తారు. ఈ విషయాలపై ఈసీ తరపున సీనియర్ అడ్వొకేట్ డీఎస్ నాయుడు వాదనలు వినిపించారు. ప్రతి నోటీసుకు వెనక గల కారణాన్ని ఈసీ పేర్కొంటుందని ఆయన చెప్పారు. పిటిషనర్లు లెవనెత్తున్న అంశాలు వారు భావిస్తున్నంత తీవ్రమైనవి కావని అన్నారు. మరోవైపు సర్ ప్రక్రియ డెడ్‌లైన్‌ను అవసరమనుకుంటే పొడిగించేందుకు ఈసీ సుముఖంగానే ఉందని కూడా చెప్పారు. చట్టంలో పేర్కొన్న ప్రక్రియకు భిన్నంగా ఒక్కరి ఓటు కూడా తొలగించబోమని హామీ ఇచ్చారు. ఓటర్ల సహాయం కోసం ఇప్పటికే ప్రచార కార్యక్రమాలు, వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేశామని కూడా చెప్పారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు స్పందిస్తూ నోటీసులు జారీ చేస్తున్న విధానంపై ఈసీని వివరణ కోరింది. యాంత్రికంగా నోటీసులు జారీ అవుతున్నాయా? అని ప్రశ్నించింది. నోటీసులకు గలకారణాలను ఈసీ ఓటర్లకు తగిన విధంగా అందిస్తోందా? అని ప్రశ్నించింది. లాజికల్ డిస్క్రిపెన్సీ అంటే ఏంటో వివరించాలని కూడా చీఫ్ జస్టిస్ ఈసీని కోరారు. అసలు ఈ కేటగిరీలో నోటీసులు ఎలా జారీ చేస్తున్నారనే విషయంలో స్పష్టత ఇవ్వాలని అన్నారు.

కవిత సమరశంఖం

హైదరాబాద్,

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ లో కవిత సమర శంఖం పూరించారు. ఆదివారం కొడంగల్ వేదికగా జరిగిన పాంచ జన్య సంకల్ప సభలో కవిత ఓపెన్ గా మాట్లాడారు. ఎటువంటి ఫిల్టర్లు లేకుండా తన అభిప్రాయాన్ని.. మొహమాటం లేకుండా చెప్పేశారు. నేను వాళ్ళు వదిలిన బాణం.. వీళ్ళు వదిన బాణం కాదు. అలాంటి తలకాయ లేని మాటలు మాట్లాడను. అలాంటి వారి కోసం నేను కొడంగల్ గడ్డమీద నుంచి చెబుతున్న. ఇప్పటికీ అధికారానికి.. విద్యకు దూరంగా ఉన్న మా బహుజనుల బాణాన్ని నేను. యువకుల యుద్ధ నినాదాన్ని నేను. వారికోసం మోడీతో కొట్లాడుతా. రేవంత్ రెడ్డితో కొట్లాడుతా. చివరికి కేసీఆర్ తో నైనా కొట్లాడుతా. తద్వారా తన మీద వస్తున్న విమర్శలకు ఈ స్థాయిలో కవిత సమాధానం చెప్పారు. అంతేకాదు తనమీద అవాకులు చవాకులు పేరుతున్న గులాబీ పార్టీ సోషల్ మీడియా.. ఆ పార్టీ అనుబంధ సోషల్ మీడియా గ్రూపులకు కవిత గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. వాస్తవానికి కవిత పాంచ జన్య సభలో గట్టిగా మాట్లాడారు. ఒక రకంగా దీనిని ఎన్నికల సభ లాగా ఆమె చాలెంజ్ గా తీసుకొని ప్రసంగించారు.. ప్రారంభం నుంచి చివరి దాకా బహుజనుల విషయాలను ప్రస్తావించారు. తన తండ్రి పరిపాలన కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో మార్పు రాలేదని. ముఖ్యంగా విద్య.. వైద్యం.. ఇతర వాటిల్లో వృద్ధి కనిపించలేదని కవిత క్లారిటీ ఇచ్చారు. విద్య.. వైద్యం వంటివి తమ ప్రథమ ప్రాధాన్యాలు అని కవిత క్లారిటీ ఇచ్చారు. అక్కడితోనే ఆగిపోలేదు.. ఇంకా చాలా విషయాలను కవిత ఈ సభలో చెప్పారు. తన తండ్రి పరిపాలన కాలంలో జరిగిన అవినీతిని.. అక్రమాలను.. తనను బయటికి పంపించిన విధానాన్ని ఆమె వివరించారు. ఇటీవల తన అత్తగారిల్లు అయిన నిజామాబాదులో పాంచ జన్య సభను నిర్వహించిన కవిత.. అక్కడ కన్నీళ్లు పెట్టుకున్నారు. సభలో మాట్లాడుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. కొడంగల్ లో మాత్రం ధైర్యంగా మాట్లాడారు. ప్రభుత్వం మీద ఆరోపణలు చేసిన ఆమె.. చివరికి తన తండ్రిని కూడా వదిలిపెట్టలేదు. అన్నిటికంటే ముఖ్యంగా గులాబీ పార్టీ సోషల్ మీడియాకు దిమ్మతిరిగిపోయేలాగా కవిత రిప్లై ఇచ్చింది. ఒక రకంగా దానిని స్లిప్పర్ షాట్ అని చెప్పవచ్చు. కొద్దిరోజులుగా గులాబీ పార్టీ సోషల్ మీడియా కవిత మీద వ్యక్తిగతంగా దాడి చేసే స్థాయిలో విమర్శలు చేస్తోంది. ఆ విమర్శలకు కవిత ఏర్పాటుచేసిన సోషల్ మీడియా గ్రూపులలో కౌంటర్ ఇస్తున్నప్పటికీ.. గులాబీ పార్టీ సోషల్ మీడియా ఆగడం లేదు. అందువల్లే కొడంగల్ సభ నుంచి కవిత గట్టిగా రిప్లై ఇచ్చారు. మరి దీనికి గులాబీ పార్టీ సోషల్ మీడియా ఎలాంటి కౌంటర్ ఇస్తుందో చూడాలి.

బోడుప్పల్లో వాలిబాల్, ఖో-ఖో క్రీడాకారుల సెలక్షన్స్ ప్రారంభం

ముఖ్య అతిథులుగా పాల్గొన్న డిప్యూటీ కమిషనర్ శైలజ, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి

విద్యార్థుల జీవితంలో క్రీడలు ఒక భాగం కావాలి

కృషి, పట్టుదలతో జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదగాలి

- మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఘట్కేసర్ జోన్ ఆధ్వర్యంలో

అండర్--14, అండర్--17 బాలబాలికల వాలిబాల్, ఖో-ఖో క్రీడల సెలక్షన్స్, టోర్నమెంట్స్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి అశోక్ కుమార్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొత్త కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొని క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు చాలా అవసరమని, ఆటలు ఆడడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని, విద్యార్థులకు ఆటలు నిత్యజీవితంలో ఒక భాగం కావాలని సూచిస్తూ, కృషి పట్టుదలతో క్రీడారంగంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోడుప్పల్ ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ విద్యాసాగర్, సీనియర్ ఉపాధ్యాయులు పి. వెంకటేశ్వర్, రాజిరెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణ యాదవ్ కమిటీ ఆహ్వానమేరకు గణనాదుడిని దర్శించుకున్న ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్

చనాగార్జునసాగర్ నియోజకవర్గం

నిడమానూరు మండలం నారమ్మగూడెం గ్రామ శ్రీ కృష్ణ యాదవ్ కమిటీ ఆహ్వానమేరకు గణనాదుడిని దర్శించుకున్న ూా.ఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ గారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ గణనాధుడి ఆశీస్సులతోటి నారమ్మగూడెం గ్రామ ప్రజలందరూ పాడి పంటల వృద్ధి తో సుభిక్షంగా ఉండాలని అభిలాషించారు.

వారి తో పాటు శ్రీ కృష్ణ యాదవ్ కమిటీ సభ్యులు,బైరెడ్డి వల్లభరెడ్డి సర్పంచ్,కసిరెడ్డి తిరుమలరెడ్డి ఉపసర్పంచ్ దుబ్బాకుల రాంరెడ్డి మాజీ సర్పంచ్ బైరెడ్డి తిరుపతిరెడ్డి మాజీ ూుజ జుఇ వైస్. ఎం.పి.పి గడ్డం గోవిందరెడ్డి మాజీ ూజూ డైరెక్టర్ ,గడ్డం సత్యనారాయణరెడ్డి మాజీ మార్కెట్ డైరెక్టర్ బైరెడ్డి సత్యనారాయణరెడ్డి బి ఆర్ స్ పార్టీ అధ్యక్షుడు బీసి సంఘం నాయకులు గంగుల అంజి యాదవ్, రావుల రాము యాదవ్, గంగుల లింగస్వామి యాదవ్ గ్రామ యువత మరియు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలకు అవార్డులు అభినందనీయం

నల్లగొండ,అన్వేషనేత్రం:

పిఆర్టియు తెలంగాణ నల్గొండ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విశేష సేవలందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి గౌరవించడం సమాజానికి స్ఫూర్తిదాయకమని పి ఆర్ టి యు తెలంగాణ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు అన్నారు. 2026 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్గొండ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు అవార్డులు అందజేసిన సందర్భంగా, అవార్డు గ్రహీతలను నల్గొండ జిల్లా శాఖ తరపున రాష్ట్ర శాఖ అసోసియేటెడ్ అధ్యక్షులు కోడదల శంకర్ తో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మపాల గిరిబాబు మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి కేవలం బోధనకే పరిమితం కాదని, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడి సేవలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా విద్యారంగంలో మరింత స్ఫూర్తి, ఉత్సాహం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు తమ సేవా స్ఫూర్తిని మరింత విస్తరించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఉపాధ్యాయుల సేవలకు అవార్డులు అభినందనీయం

నల్లగొండ,అన్వేషనేత్రం:

పిఆర్టియు తెలంగాణ నల్గొండ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విశేష సేవలందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి గౌరవించడం సమాజానికి స్ఫూర్తిదాయకమని పి ఆర్ టి యు తెలంగాణ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు అన్నారు. 2026 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్గొండ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు అవార్డులు అందజేసిన సందర్భంగా, అవార్డు గ్రహీతలను నల్గొండ జిల్లా శాఖ తరపున రాష్ట్ర శాఖ అసోసియేటెడ్ అధ్యక్షులు కోడదల శంకర్ తో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మపాల గిరిబాబు మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి కేవలం బోధనకే పరిమితం కాదని, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడి సేవలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా విద్యారంగంలో మరింత స్ఫూర్తి, ఉత్సాహం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు తమ సేవా స్ఫూర్తిని మరింత విస్తరించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల ఆర్డీవో అధికారి కు వినతి సామాజికవేత్త ముడి. మార్టిన్

మేడ్చల్, అన్వేషనేత్రం:

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండల తాసిల్దారు నిర్లక్ష్యం వలన ప్రభుత్వ స్థలము అన్యాక్రాంతము విషయమై. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండల పరిధిలోని సర్వేనెంబర్ 103 లో నీ ప్రభుత్వ స్థలం గత నాలుగు ఐదు సంవత్సరాల నుండి అన్యాక్రాంతం అవుతున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న మేడిపల్లి ఎమ్మార్వో గావచ్చినటువంటి ప్రతి ఒక్క ఎమ్మార్వో ప్రతి ఒక్క ఆర్.ఐ సంబంధిత సిబ్బందితోపాటు అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నటువంటి వారికి సహకరిస్తున్నారని వారి పైన విచారణ జరిపించాలని మనవి 2002లో ఇచ్చిన పట్టాలను 2021 నుండి 2026 వరకు ఇంకా కొనసాగుతున్నాయి. 2002లో ఇచ్చిన పట్టాలు దాని కాలపరిమితి దాదాపుగా ఒక సంవత్సరం ఉంటుంది అలాంటిది 24 సంవత్సరాల తర్వాత కాలం చెల్లిన పట్టాలకు డబ్ల్యూ పి నెంబర్లు తెచ్చుకొని య దేచ్ఛగా నిర్మాణాలు జరుగుతుంటే వచ్చిన ప్రతి ఎమ్మార్వోకు ఫిర్యాదు చేస్తుంటే నేను ఉన్నప్పుడు జరగడం లేదు నాకన్నా ముందు జరిగిన వాటికి నేనేలా బాధ్యుణ్ణి అవుతానని తప్పించుకుంటూ కాలయాపన చేసుకుంటూ అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్న ఎమ్మార్వో పైన విచారణ జరిపించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడి ప్రజాప్రయోజనాల నిమిత్తమై భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ప్రభుత్వ స్థలాన్ని కాపాడుతారని మీపై పూర్తి విశ్వాసంతో తమరికి మనవి చేస్తున్నాను అదేవిధంగా అక్రమ నిర్మాణదారులను 24 సంవత్సరాల నుండి మీరు ఇల్లు నిర్మించుకోకుండా ఇంతకాలం ఎందుకు కా లయాపన చేశారని అడగకుండా వాళ్లకు తగిన సలహాలు సహకారాలు అందించడం వల్లనే ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయి కనుక సంబంధిత మేడిపల్లి ఎమ్మార్వో,ఆర్ఐ రాకేష్ పైన విచారణ జరిపించి అసలు ఈ పట్టాలు ఇంత కాలము ఎక్కడున్నాయి 24 సంవత్సరాల తర్వాత బయటికి ఎలా వచ్చాయి దీనికి కారకులు ఎవరు విచారణ జరిపించి ఎమ్మార్వో ఆర్ఐ వీరిపైన పూర్తిస్థాయి విచారణ జరిపించి వీరి పైన చట్టపైనమైన చర్యలు తీసుకోవాలని తమరికి మనవి చేస్తున్నాను.

ఉపాధ్యాయుల సేవలకు అవార్డులు అభినందనీయం

నల్లగొండ,అన్వేషనేత్రం:

పిఆర్టియు తెలంగాణ నల్గొండ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విశేష సేవలందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి గౌరవించడం సమాజానికి స్ఫూర్తిదాయకమని పి ఆర్ టి యు తెలంగాణ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు అన్నారు. 2026 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్గొండ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు అవార్డులు అందజేసిన సందర్భంగా, అవార్డు గ్రహీతలను నల్గొండ జిల్లా శాఖ తరపున రాష్ట్ర శాఖ అసోసియేటెడ్ అధ్యక్షులు కోడదల శంకర్ తో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మపాల గిరిబాబు మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి కేవలం బోధనకే పరిమితం కాదని, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.

ప్రతి ఉపాధ్యాయుడి సేవలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా విద్యారంగంలో మరింత స్ఫూర్తి, ఉత్సాహం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు తమ సేవా స్ఫూర్తిని మరింత విస్తరించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు.

తుంగతుర్తి శాసనసభ్యులు గౌ×× శ్రీ మందుల సామేలు గారి తేది: 23.09.2026 బుధ వారం నాటి పర్యటన కార్యక్రమాల వివరాలు.



1. ఉదయం 08.00 గంటలకు తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో రూ. 7 కోట్ల జూ= నిధులతో్గానూ మరియు వీూూ తాటిపాముల గ్రామ పాఠశాలల అభివృద్ధికి శంకుస్థాపన మరియు యశ్వంతపూర్ వాగుపై నిర్మించు చెక్ డ్యామ్ కం బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన కార్యక్రమాలలో గౌరవ తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి ఆహార, పౌర సరఫరా శాఖల మంత్రి వర్యులు శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మరియు భువనగిరి పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీచామల కిరణ్ కుమార్ రెడ్డి గార్లతో కలిసి కార్యక్రమాలలో పాల్గొంటారు.

2. ఉదయం 9.00 గంటలకు అడ్డగూడూర్ మండలములోని ధర్మారం గ్రామంలో బిక్కేరు వాగుపై నిర్మించిన చెక్ డ్యాం ప్రారంభోత్సవం మరియు ఊర చెరువు అభివృద్ధికి పనుల పరిశీలన కార్యక్రమాలలో గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల,ఆయకట్టు అభివృద్ధి, ఆహార, పౌర సరఫరా శాఖల మంత్రి వర్యులు శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మరియు భువనగిరి పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గార్లతో కలిసి కార్యక్రమాలలో పాల్గొంటారు.

ఇట్టి పర్యటన కార్యక్రమాలకు , సంబంధిత అధికారులు, గ్రామ సర్పంచులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు,ూవీజ, ూూజూ చైర్మన్ లు ,డైరెక్టర్లు, ×చీఖజ, సేవాదళ్, చీూఖ×, ూూజఙూూ వీజుణఙూ గ్రామశాఖ అధ్యక్షులు శాఖ గ్రంథాలయం చైర్మన్లు,అనుబంధ సంఘాల నాయకులు, ప్రింట్ ఢ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విధిగా పాల్గొనవలసిందిగా కోరడమైనది. తదుపరి వివరాలు పర్యటన అనంతరం

తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర సమీక్షా సమావేశం.

సంఘం బలోపేతం-రాజ్యాంగ పరిరక్షణ-సామాజిక న్యాయం కోసం కార్యాచరణ పై చర్చ.

హైద్రాబాద్,అన్వేషనేత్రం సెప్టెంబర్ 22 :

తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర సమీక్షా సమావేశం సోమవారం మధ్యాహ్నం 2:00 గంటలకు హయత్ నగర్ లో తెలంగాణ అంబేద్కర్ రాష్ట్ర అధ్యక్షులు వెల్మకంటి దయాకర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పారంద స్వామి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాబోయే రోజుల్లో అంబేద్కర్ సంఘాలు సమాజం పట్ల ఎంతో బాధ్యత కలిగి ఉండాలని పలువురు కోరడం జరిగింది. ఇంతకు ముందు రాష్ట్రం లో అంబేద్కర్ సంఘాలు చేసినటువంటి కార్యక్రమాలను పరిగణలోకి తీసుకొని మున్ముందు ఏ విధంగా ముందుకెళ్లాలి అనే విషయాలను పూర్తి స్థాయిలో చర్చించడం జరిగిందని. ఎస్సి, ఎస్టి,బిసి,మైనార్టీ, బడుగుబలహీన వర్గాల సమస్యలను గుర్తించాలని,రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కల్పించాలని, అంబేద్కర్ జయంతి, వర్ధంతులు, రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని,అదేవిధంగా ప్రతి జిల్లా లో కమిటీలు వేసి వివిధ మండలాల లో మరియు గ్రామ స్థాయిలో కూడ కమిటీలు వేయడం జరుగుతుందని,దళితులు, బలహీన వర్గాలకు చేరాల్సిన పథకాల గూర్చి పోరాడుతామని, సమాజంలో ఆర్థిక అసమానలతో కొట్టుమిట్టాడుతున్న పేదవారికి ప్రభుత్వాల నుండి సంక్షేమ పథకాలను అందించడంలో ముందుంటామని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దయాకర్, గౌరవ అధ్యక్షులు పోతరాజు లాలయ్య, జన్ను నరసయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తూముల సదానందం, అధికార ప్రతినిధి ఇసంపల్లి రమేష్, కార్యదర్శులు గాజుల చందర్, జెనిగ రమేష్ లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్ను తామస్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గొర్రె థామస్ తదితరులు పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

ద్వంద్వ నీతితో పరిష్కారాలా?

ప్రపంచంలోని సువిశాల సముద్రాల, జలసంధులు ఎవరికీ స్వంతం కావని, అవన్నీ స్వేచ్ఛా నౌకాయానానికి ఉపయోగపడవలసినవేనని అమెరికా గాని, యూరప్‌గాని, ఇండి యాగాని, పలు ఇతర దేశాలుగాని, నిజంగాని భావిస్తున్నాయా? లేక తమకు అవసరమైన సందర్భాలలో మాత్రమేనా? దక్షిణ అమెరికా, మధ్య అమెరికా, అట్లాంటిక్ ప్రాంతాలను అమెరికన్లు మన్రో డాక్ట్రిన్, డోన్రో డాక్ట్రిన్‌ల ద్వారా తమ జాగీర్లుగా ప్రకటించారు. ఆ ప్రాంతంలో ఏం చేస్తాం, ఏం చేయమన్నది తమ అధికారమేనన్నారు. అదే విధంగా ప్రవర్తిస్తున్నారు. తమకు నచ్చని వెనిజులా, క్యూబా వంటి దేశాలను సముద్ర మార్గాలలో దిగ్బంధం చేయటం ఇటీవలి దృష్టాంతాలే.

మరొక వైపు పసిఫిక్‌ను గమనించినా అదే జరుగుతున్నది. ఉత్తరాన జపాన్ పశ్చిమ తీరం నుంచి, తూర్పు తీరం నుంచి దక్షిణ దిశగా ఫిలిఫ్ఫీన్స్ వరకు గల దీవుల సమూహాలను ఫస్ట్ ఐలాండ్ ఛెయిన్, సెకండ్ ఐలాండ్ ఛెయిన్ అంటూ ప్రకటించి, చైనా నౌకలు వాటిని దాటి రావటానికి వీల్లేదని వాదిస్తున్నారు. ఆ ప్రాంతమంతటా తమ కూటమి దేశాలలో సైనిక స్థావరాలను ఏర్పాటు చేసారు. పదే పదే ప్రచారంలోకి వచ్చి నిజాలుగా భ్రమింపజేస్తాయి. ఇదొక సాధారణ సూత్రం. ఇది అంతర్జాతీయ వ్యవహారాలకు కూడా వర్తిస్తుంది. ఒక విషయం అట్లా భ్రమింపజేసినపుడు కొన్ని వాస్తవాలు మరుగున పడతాయి. ఆ ప్రచారాలు చేసే వారి ఉద్దేశం కూడా అదేనని ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఉదాహరణకు స్వేచ్ఛా నౌకాయానం అనే విషయాన్ని చూద్దాము. ఈ మాట సాధారణ రూపంలో ఎప్పటినుంచో ఉన్నదే అయినా, ఇరాన్ యుద్ధ సందర్భంగా బాగా వాడుకలోకి వచ్చింది. ఆ మాట లోగడ వినని సామాన్య ప్రజలకు కూడా ఇపుడు తెలిసిపోయింది. అట్లా జరిగిన క్రమం ఏమిటి? ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ కలిసి గత ఫిబవరి 28న ఆకస్మిక దాడులు మొదలుపెట్టాయి. అది ఇరాన్ కాదు గదా అసలు ప్రపంచమే ఊహించని పరిణామం. అణు కార్యక్రమంపై వారితో చర్చలు జరుపుతూ, అవి సంతృప్తికరంగా కూడా ఉన్నప్పుడు మధ్యలో దాడులేమిటి? గనుక ఇక్కడ అందులోకి వెళ్లటం లేదు. కాని, రెండు మహాశక్తి వంతమైన సైన్యాలు దాడులు సాగించటంతో వెంటనే ఉత్పన్నమైన ప్రశ్న వారిని ఇరాన్ ఎట్లా తట్టుకుని నిలవగలదన్నది. అట్లా కొన్ని రోజులు గడిచేసరికి, అమెరికా, ఇజ్రాయెల్‌పై అప్పటికి తగినన్ని ఎదురు దాడులు జరిపిన ఇరాన్, ఇక అసమతుల యుద్ధానికి పాల్పడగలదనే మాట వినిపించింది. అసమతుల యుద్ధమనేది బలవంతునిపై బలహీనుడు సాగించే వ్యూహంగా ఎప్పటి నుంచో ఉన్నదే. అందరికీ తెలిసిన డేవిడ్ గోలియత్ పోరు అటువంటిదే. అటువంటి వ్యూహాన్ని అనుసరించి ఆఖరుకు బలహీనుడే గెలుస్తాడన్నది నీతి. ప్రకారం ఇరాన్ ఏం చేసింది? ప్రపంచానికంతా చమురు, ఇతర సరకులు రవాణా అయే హర్మూజ్ జలసంధిని మూసివేసింది. దానితో ఇంధన కొరతలు ఏర్పడి, ఇంధనంతోపాటు ఇతర సరకులు ధరలు పెరిగి అందరూ విలవిలలాడారు. అమెరికాపై ఒత్తిడి పెరిగింది. కొన్ని వారాల వెనుక ముందుల తర్వాత దాడులు ఆపివేసారు. అడపాదడపా తప్పి. అనగా, ఇరాన్ అసమతుల యుద్ధ వ్యూహం ఫలించిందన్న మాట. ఇక్కడ ఒక విశేషం చెప్పాలి. పైన ప్రస్తావించిన డేవిడ్ గోలియత్ పోరు కథ పుట్టింది ఇజ్రాయెల్ వారి శత్రువులైన ఫిలిస్టీనియన్ల గురించే. ఫిలిస్టీనియన్లు పాలస్తీనియన్లు వేరు. కాని ప్రాంతం అదే. ఈ కథ బైబిలులోనిది. అప్పటి అసమతుల యుద్ధంలో గోలియత్‌ను చిత్తు చేసిన డేవిడ్, ఇజ్రాయెల్ పక్షానికి చెందినవాడు. ఈ కథ ఇప్పుడు విచిత్రంగా తిరగబడింది. ఇజ్రాయెల్ గోలియత్‌గా మారగా ఇరాన్ డేవిడ్ పాత్ర ధారి అయింది. ఎఱర్శీతీఎ మరిన్ని కనుగొనండి లైఫ్ స్టైల్ టెక్ ట్రెండ్స్ ఆధ్యాత్మిక కంటెంట్ చాశ్రీంశీ =ఘుస – డిజిటల్ చీకట్లలో చిన్నారులకు ఆశాదీపం ఇదంతా రాయటం ఎందుకంటే హర్మూజ్ జలసంధిని ఇరాన్ తన అసమతుల యుద్ధ వ్యూహంలో విజయవంతగా ఉపయోగించుకుంటున్నది. తాజాగా, వారి మిత్ర సంస్థ అయిన హూతీలు బాబ్ అల్ మందెబ్ జలసంధిని అదే విధంగా ఉపయోగించటం మొదలుపెట్టారు. దానితో అమెరికా, ఇజ్రాయెల్ తోపాటు వారి మిత్ర దేశాలైన అరబ్ రాజ్యాలు కూడా దిక్కుతోచని స్థితి లోనవుతున్నాయి. ఇదంతా వివరిస్తూ ఇక్కడ చెప్పదలచింది ఏమంటే, ఈ పరిణామాలు సమస్తం ప్రపంచ దేశాలన్నింటికీ స్పష్టంగా తెలిసినదే. ఇందులో నేరం ఇరాన్ ది కాదనీ, అమెరికా, ఇజ్రాయెల్‌లది అని తెలిసిందే. కాని ప్రధాని మోడీ ప్రభుత్వం సహా అత్యధికులు, స్వేచ్ఛాయుత నౌకాయానాన్ని ఆపివేసిందంటూ ఇరాన్‌ను ఆక్షేపించటం చేస్తున్నారుగాని, ఆ పరిస్థితి ఉత్పన్నమవటానికి కారణమైన అమెరికా, ఇజ్రాయెల్‌లను నిందించటం లేదు. వారిది ఏ విధంగా చూసిన అక్రమ యుద్ధమని, అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని, అందువల్ల వెంటనే ఆపివేసి హర్మూజ్ ద్వారా మునుపటి వలెనే స్వేచ్ఛా నౌకాయానానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేయటం లేదు. ద్వంద్వ నీతి అంటున్నది సరిగా దీనినే. కనుకనే సమస్య పరిష్కారం కావటం లేదు.

ఫుడ్ డెలివరీ సంస్థలపై హోటల్ యజమానుల ఉద్యమం

చెన్నై : తమిళనాడులోని హోటళ్ల యజమానులు ఆహార డెలివరీ సంస్థలపై తిరుగుబాటు మొదలుపెట్టారు. పెద్ద కంపెనీ డెలివరీ యాప్‌లకు స్వస్తి పలుకుతున్నారు. రాష్ట్రంలో ఇది ఉద్యమంగా మొదలైందని, రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాపితమవుతుందని హోటల్ యజమానుల సంఘాలు ప్రకటిస్తున్నాయి. నామక్కల్ జిల్లాలో మొదలైన ఈ విప్లవం ఇప్పుడు కడలూరు జిల్లాకు వ్యాపించింది. మరిన్ని జిల్లాల్లోని హోటల్ యజమానుల సంఘాలు ఈ విషయమై చర్చలు నిర్వహిస్తున్నాయి.

మా మనుగడకు ఇబ్బంది : హోటల్ యాజమాన్యాలు

జొమాటో, స్విగ్గీ లాంటి ఫుడ్ డెలివరీ యాప్‌లు భారీ మొత్తంలో కమిషన్లు తీసుకుంటాయని హోటల్ యజమాన్యాలు ఆరోపిస్తున్నాయి. తమ ప్రమేయం లేకుండా ఏకపక్షంగా డిస్కౌంట్లు ఇస్తూ తమ మనుగడకు ఇబ్బందిగా మారుతున్నారని చెబుతున్నాయి. వారి సొంత చూసుకుంటూ హోటళ్ల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని, చాలాసార్లు ఫిర్యాదులు చేసినా స్పందన రావడంలేదని వాపోయాయి. పెద్ద డెలివరీ యాప్‌లు 30–35 శాతం కమిషన్లతో పాటు జీఎస్టీలను తమ నుంచి వసూలు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశాయి. నగరాలతో పోల్చితే ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో నైపుణ్యమైన వంట మాస్టర్లున్నారని, యజమానులున్నారని సంఘ సభ్యులు చెబుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడంతో పెద్ద డెలివరీ సంస్థల ఒప్పంద పత్రాల్ని చదవకుండానే సంతకాలు చేసేశారని ఆరోపిస్తున్నారు. ఫలితంగా చాలాచోట్ల హోటళ్లు నష్టాలతో నడుస్తూ తప్పనిసరి పరిస్థితుల్లో ఆ డెలివరీ యాప్‌లను బహిష్కరిస్తున్నట్లు వివరించారు.

జారోజ్ వైపు ఆసక్తి

కడలూరు జిల్లా చిదంబరంవాసి రామ్‌ప్రసాద్ రూపొందించిన 'జారోజ్' యాప్ మీద ఇప్పుడు హోటల్ యజమానుల సంఘాలు ఆసక్తి చూపిస్తున్నాయి. నెలకు పెద్ద రెస్టారెంట్లకు రూ.3 వేలు, చిన్న రెస్టారెంట్లకు, బేకరీలకు రూ.1500, దీనికి అదనంగా జీఎస్టీతో వచ్చిన స్థానిక యాప్‌ను వారు ఎంచుకున్నారు. దీంతో గత కొన్ని నెలలుగా 50 ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో 5 వేల హోటళ్ల నుంచి 8 లక్షల మందికి సేవలందిస్తోంది.

ఈ ఉద్యమం మొదట కేరళలో మొదలైంది..

హోటల్ యజమాన్యాలు పెద్ద డెలివరీ యాప్‌లను బహిష్కరించడం ఇదేం తొలిసారి కాదు. కేరళలో ఈ ఉద్యమం మొదలైంది. 2021లో భారీ కమిషన్లను వ్యతిరేకిస్తూ కొచ్చిలోని కొన్ని హోటళ్లు సొంతంగా యాప్‌లను రూపొందించుకున్నాయి. తర్వాత కేరళ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ స్వతహాగా 'రీజోరు' పేరుతో డెలివరీ యాప్‌ను తీసుకొచ్చింది.

ధరలు తగ్గిస్తున్నాం

ధరలు తగ్గిస్తున్నాం అని నామక్కల్‌లో జారోజ్ యాప్ ప్రారంభ కార్యక్రమంలో స్థానిక హోటల్ యజమానుల సంఘాల సభ్యులు వెల్లడించారు. కమిషన్ కింద రూ.2 నుంచి రూ.30 వేలు పెద్ద డెలివరీ యాప్‌లకు చెల్లించేవాళ్లమని తెలిపారు. ఇప్పుడు 90 శాతం ఆదా అయ్యే మార్గాన్ని ఎంచుకున్నాం అని చెప్పారు. ఆహార ధరలు కూడా తగ్గిస్తున్నామన్నారు. ఇది హోటల్ యజమానులకు, వినియోగదారులకు లాభదాయకంగా ఉందని, అందుకే పెద్ద యాప్‌లను బహిష్కరించాం అని హోటల్ యజమానుల సంఘాల సభ్యులు వివరించారు.

ఈ ఉద్యమం రాష్ట్ర వ్యాప్తమవుతుంది

ఈ ఉద్యమం రెండు జిల్లాలకే ఆగిపోవడంలేదనీ, రాష్ట్రవ్యాప్తంగా చాలా జిల్లాల్లో చర్చలు నడుస్తున్నాయని, త్వరలో కీలక నిర్ణయం వెలువడుతుంది అని అరుళ్ మురుగన్, కార్యదర్శి, నామక్కల్ హోటల్ యజమానుల సంఘం వెల్లడించింది. హోటల్ యజమానులకు, వినియోగదారులకు నష్టం కలిగించే యాప్‌ల చర్యలను తాము వ్యతిరేకిస్తున్నామని వెంకట సుబ్బు, అధ్యక్షులు, కడలూరు జిల్లా హోటల్ యజమానుల సంఘం స్పష్టం చేసింది.

దేశవ్యాప్తంగా ఎపిలోనే అత్యధిక పెట్రోల్ ధర ..!

అమరావతి :

దేశంలోని పలు రాష్ట్రాల్లో సోమవారంనాటి పెట్రోల్ ధరలను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో లీటరు పెట్రోల్ రూ.109.46 గా నమోదైంది. ఇది దేశంలోనే అత్యధిక ధర కావడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం క్రూడాయిల్ కొనుగోళ్లు ఒకే విధంగా ఉన్నప్పటికీ రాష్ట్రాలవారీగా వీటి ధరల్లో ఇంత వ్యత్యాసం ఉండటంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ అధిక ధరలకు ప్రధాన కారణాలుగా ఉన్న పెట్రోల్, డీజిల్ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న పన్నుల స్వరూపం..!

రాష్ట్రాల వారీగా ధరల్లో వ్యత్యాసానికి కారణాలు

ముడి చమురు కొనుగోలు ధర అంతర్జాతీయ మార్కెట్ పై, డాలర్‌తో రూపాయి మారకం విలువపై ఆధారపడి ఉన్నప్పటికీ తుది వినియోగదారునికి చేరే పెట్రోల్ ధర రాష్ట్రాలవారీగా గణనీయంగా మారుతోంది. పెట్రోల్, డీజిల్‌ను వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) పరిధి నుంచి మినహాయించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి ఇంధనంపై విలువ ఆధారిత పన్ను (వ్యాట్)ను విధిస్తున్నాయి. ఈ వ్యాట్ ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు అధిక వ్యాట్ విధించడం వల్ల ఇక్కడ పెట్రోల్ ధర దేశంలోనే అత్యధికంగా ఉంది. తెలంగాణ, కేరళ, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కూడా వ్యాట్ అధికంగా ఉండటం వల్ల పెట్రోల్ ధరలు భగ్గుమంటున్నాయి.

కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినా

కేంద్ర ప్రభుత్వం గతంలో పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినప్పటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి కొన్ని రాష్ట్రాలు తమ రాష్ట్ర వ్యాట్‌ను తగ్గించలేదు. దీని ఫలితంగా కేంద్రం ఇచ్చిన తగ్గింపు ప్రయోజనం వాహనదారులకు పూర్తి స్థాయిలో అందడం లేదు. చమురు రిఫైనరీల నుంచి పెట్రోల్, డీజిల్ రవాణా చేసే దూరాన్ని బట్టి ఖర్చులు కూడా ధరను ప్రభావితం చేస్తాయి. అయినప్పటికీ ప్రధాన వ్యత్యాసానికి కారణం రాష్ట్రాల పన్ను విధానాలేనని తెలుస్తుంది. డీలర్ల కమిషన్ కూడా తుది ధరలో భాగమే. ఇది రిఫైనరీల నుంచి డీలర్లకు ఇంధనాన్ని సరఫరా చేసినందుకుగాను చమురు కంపెనీలు చెల్లిస్తాయి.

పన్నుల స్వరూపం

పెట్రోల్ తుది ధరలో దాదాపు 50 శాతం నుంచి 60 శాతం వరకు పన్నుల రూపంలోనే ఉంటుంది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులు ఉంటాయి.

కేంద్ర ప్రభుత్వం విధించే పన్నులు

కేంద్ర ప్రభుత్వం లీటరు పెట్రోల్ పై ఒక నిర్ణీత మొత్తం (ఫిక్స్‌డ్ అమౌంట్) లో ఎక్సైజ్ సుంకాన్ని విధిస్తుంది. ఈ మొత్తాన్ని కేంద్రం తన ఖజానాకు జమ చేసుకుంటుంది. సెస్, స్పెషల్ అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ పేరుతో కూడా కేంద్రం పన్నులను విధిస్తుంది. వీటిలో చాలా వరకు రాష్ట్రాలతో పంచుకోకుండా కేంద్రమే తీసుకుంటోంది.

రాష్ట్ర ప్రభుత్వం విధించే పన్నులు

రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ పై విలువ ఆధారిత పన్ను (వ్యాట్) ను విధిస్తున్నాయి. ముఖ్యంగా ఇది డీలర్లకు అమ్మే ధర, కేంద్రం విధించే ఎక్సైజ్ సుంకం, డీలర్ కమిషన్‌తో సహా మొత్తం ధరపై విధిస్తారు. దీని కారణంగా ఇంధనం బేస్ ధర పెరిగితే, రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కూడా పెరుగుతుంది.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

ఇండియా, చైనా మధ్య ఇండిగో డైరెక్ట్ విమానాలు

నవంబర్ 10 నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ :

ఇండియా, చైనా మధ్య డైరెక్ట్ విమాన సేవలను ప్రారంభించనున్నట్లు ఇండిగో వెల్లడించింది. నవంబర్ 10 నుంచి ఢిల్లీ, గ్వాంగ్‌జౌ మధ్య రోజువారి విమాన సేవలను అందుబాటులోకి తెస్తోన్నట్లు పేర్కొంది. ఇందుకోసం ఎయిర్‌బస్ ఎ320 విమానాలను ఉపయోగించనున్నట్లు వెల్లడించింది. కరోనా, ఆ తర్వాత డోక్లామ్ ఆందోళనల సమయంలో ఇరు దేశాల మధ్య డైరెక్ట్ విమానయాన సేవలు పూర్తిగా నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఇటీవల ప్రధాని మోడీ చైనా పర్యాటన తర్వాత ఇరు దేశాల విదేశాంగ మంత్రిత్వ శాఖలు విమాన సేవల పునరుద్ధరణకు సానుకూల నిర్ణయాన్ని తీసుకున్నాయి.

రూ.999తో జావాయెజ్డీ ప్రీ బుకింగ్

ముంబయి : ప్రీమియం బైకుల తయారీ కంపెనీ జావా యెజ్డీ మోటార్ సైకిల్స్ ప్రస్తుత పండగ సీజన్‌లో రూ.999తోనే తమ మోటార్ సైకిళ్లను ప్రీబుకింగ్ చేసుకోవచ్చని పేర్కొంది. జావా లేదా యెజ్డీ మోటార్ సైకిల్‌ను తమ వెబ్‌సైట్‌లో ముందస్తు బుకింగ్ చేసుకోవచ్చని తెలిపింది. 350 సిసి లోపు ఎనిమిది పెర్ఫార్మెన్స్ క్లాసిక్ మోటార్ సైకిల్స్‌పై జిఎస్‌టిని తగ్గించినట్లు జావా యెజ్డీ మోటార్ సైకిల్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ శరద్ అగర్వాల్ తెలిపారు. జిఎస్‌టి సవరణ తర్వాత తమ బైకుల ధరలు రూ.1.5 లక్షల నుంచి ప్రారంభవుతున్నాయన్నారు. వీటిపై నాలుగు సంవత్సరాలు లేదా 50వేల కిలోమీటర్ల వరకు వారంటీని అందిస్తున్నామన్నారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి బెంగళూరుకు బయలుదేరిన తెలంగాణ మంత్రుల, ఎమ్మెల్యేల బృందం.

కర్ణాటకలోని నారాయణపూర్ ప్రాజెక్ట్ నుంచి జూరాల ప్రాజెక్టుకు సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ డీకే శివకుమార్ గారిని కలిసేందుకు బెంగళూరు బయలుదేరిన మంత్రుల, ఎమ్మెల్యేల బృందం.
శంషాబాద్ విమానాశ్రయం నుంచి బెంగళూరుకు బయలుదేరిన ఈ బృందంలో ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు గారు, పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి గారు, మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్‌రెడ్డి జీఎంర్ గారు, శ్రీ. మేఘా రెడ్డి గారు, శ్రీ బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గారు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జూరాల పరిధిలోని రైతులకు సాగునీటి అవసరాలను తీర్చేందుకు నారాయణపూర్ నుంచి నీటి విడుదల చేయాలని కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరపనున్న మంత్రుల, ఎమ్మెల్యేల బృందం.కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా.
లిదేవరకద్ర నియోజకవర్గం

ఈరోజు వెల్లంకి గ్రామంలో మాజీ సర్పంచ్ గారి సతీమణి కీర్తిశేషులు పున్న భ్రమరాంబ పదవ రోజు సందర్భంగా నివాళులర్పించి అనంతరం కుటుంబాన్ని పరామర్శిస్తున్న ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్న గారితో కలిసి పాల్గొన్న డాక్టర్ ఎన్ అశోక్

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గుడ్ న్యూస్

హైదరాబాద్,అన్వేషనేత్రం:

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. నిర్మాణాల్లో ఎదురయ్యే ఇబ్బందులను తొలగిస్తూ జీఓ జారీ చేసినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బేస్మెంట్ లేదా అంతకన్నా పైస్థాయికి చేరుకున్న ఇళ్ల నిర్మాణదారులకు వన్ టైమ్ క్లియరెన్స్ కింద నిధుల విడుదలకు ప్రభుత్వం అనుమతించిందన్నారు.ఈ సడలింపు ఒక్కసారే వర్తిస్తుందని చెప్పారు.నిర్మాణం కాని ఇళ్లను రద్దు చేసి ఇతరులకు కేటాయిస్తామన్నారు.

గణేష్ నవరాత్రి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గారి నివాసంలో గణేష్ హోమం..

రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్య, సుఖ సంతోషాలతో, వర్షాలు సమృద్ధిగా పడి రైతన్నల కళ్ళలో ఆనందం పాడిపంటలతో పల్లెలు పచ్చగ వికసించివెల్లువిరియాలని ప్రత్యేక హోమం..
హైదరాబాద్ బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్:
గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు
శ్రీ పొన్నం ప్రభాకర్ గారు తమ అధికారిక నివాస గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి గణేష్ హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు.

క్రీడల్లో రాణిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవడంతో పాటు ఉద్యోగ అవకాశాలు త్వరగా లభిస్తాయి: మంత్రి పొన్నం ప్రభాకర్

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సిద్దిపేట జిల్లా జట్టు సిద్ధం

కబడ్డీ క్రీడాకారులకు జెర్సీలు అందజేసి అభినందించిన మంత్రి

హుస్నాబాద్‌లో గత పది రోజులుగా శిక్షణ పొందుతున్న సిద్దిపేట జిల్లా కబడ్డీ జట్టును రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం అభినందించారు. ఈ నెల 26వ తేదీ నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు సిద్దిపేట జిల్లా కబడ్డీ జట్టు హుస్నాబాద్‌లో గత పది రోజులుగా ప్రత్యేక శిక్షణ పొందుతోంది. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించి, వారికి జట్టు జెర్సీలను అందజేశారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి సిద్దిపేట జిల్లాకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు కూడా యువత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడల్లో రాణించడం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవడంతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలను త్వరగా సాధించేందుకు క్రీడా ప్రతిభ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని మంత్రి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ, ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. సిద్దిపేట జిల్లా జట్టు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

కొండా దంపతుల ఆదేశాలతో రాబోయే వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

వరంగల్ మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీ దే
జై కొండా జై కాంగ్రెస్
దొంతుల రాజేష్ నేత
+ఔవీజ 23 వ డివిజన్ అప్ కమింగ్ కాంటెస్టింగ్ కార్పొరేటర్
వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్

హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

చిట్యాల మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్
గౌరవ గుండెబోయిన శ్రీ లక్ష్మి సైదులు గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు????????
ఆ భగవంతుని ఆశీస్సులతో మీరు ఆయురారోగ్యాలతో, ఆనందంగా, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజాసేవలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.
మీ ప్రతి అడుగు ప్రజల సంక్షేమం కోసం సాగాలని,
మీ సేవా ప్రయాణం మరింత విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ
చిట్యాల కాంగ్రెస్ పార్టీ అభిమానులు మరియు మున్సిపాలిటీ సిబ్బంది

ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గారు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారి పిలుపుమేరకు ఈరోజు హైదరాబాద్ జిల్లా చంద్రాయన గుట్ట నియోజకవర్గంలో హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి నిఖిల్ కుమార్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.
ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు మరియు నూతనంగా ఎన్నుకోబడిన హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి పోలేపాక జీవన్ జ్యోతి గారు మరియు హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ బొమ్మె ర సమ్మయ్య గారు ముఖ్య అతిథులుగా హాజరైనారు.
ఆ సమావేశంలో మాట్లాడుతూ మన చైర్మన్ గారు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు పిలుపు మేరకు సెప్టెంబర్ 30 వరకు అన్ని జిల్లా కమిటీలు నియోజకవర్గ కమిటీలు మండల కమిటీలు డివిజన్ కమిటీలు విలేజ్ కమిటీలు పూర్తి చేయాలని చెప్పడం జరిగింది ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా చంద్రయనగుట్టలో ఏర్పాటు చేసిన సమావేశానికి రావడం జరిగింది ఎట్టి పరిస్థితుల్లో ఈ నెల 30 వరకు నూతన కమిటీలకు అన్ని పూర్తి చేసుకొని గాంధీభవంలో ఉన్నటువంటి మన ఎసి డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యాలయంలో సబ్మిషన్ చేయవలసిందిగా చెప్పడం జరిగింది ఈ సమావేశానికి హైదరాబాద్ జిల్లా ఏడు నియోజకవర్గాల నుండి ఇన్చార్జులు హాజరు కావడం జరిగింది.

ఇందిరమ్మ స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది

సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

హైద్రాబాద్,అన్వేషనేత్రం :

తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారి సీఎం ఎ. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం--1989పై రాష్ట్ర స్థాయి ఉన్నతస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 ఫిబ్రవరి 11న జరిగిన సమావేశం తర్వాత ఇదే తొలి రాష్ట్ర స్థాయి ఉన్నతస్థాయి సమావేశం.ఎస్సీ, ఎస్టీలపై అఘాయిత్యాలను ప్రభుత్వం మానవీయ కోణంలో చూస్తోంది. బాధితులకు సత్వర న్యాయం, పరిహారం, పునరావాసం అందేలా చర్యలు.2023 నుంచి ఇప్పటివరకు 7,563 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ కేసులు నమోదయ్యాయి -- మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్.బాధితుల నష్టపరిహారాన్ని బడ్జెట్‌తో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానల్‌లో సత్వరమే విడుదల చేయాలని అధికారులను ఆదేశం.నమోదైన కేసులు, దర్యాప్తు, విచారణ, కేసుల పరిష్కారం, బాధితులకు అందుతున్న ఆర్థిక సహాయం, పునరావాసంపై సీఎం స్వయంగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రత్యేక న్యాయస్థానాలు, మొబైల్ కోర్టుల పనితీరు, చట్టంపై అవగాహన కార్యక్రమాలపై సమీక్ష."దళితులు కోరుకునేది ఆత్మగౌరవం, సమానత్వం, భద్రత" -- మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్.గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర స్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్--మానిటరింగ్ సమావేశాన్ని ఎందుకు నిర్వహించలేదని మంత్రి ప్రశ్నించారు.దళితులపై దాడులు, అత్యాచారాలు, వేధింపుల విషయంలో గత ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపలేదని మంత్రి విమర్శ. ఇటీవల దళితుల ఆత్మగౌరవానికి సంబంధించిన ఘటనపై మంత్రి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకునేలా సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది కాంగ్రెస్ హయాంలో 25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు అందించిన ఘనత ఇందిరాగాంధీదని మంత్రి పేర్కొన్నారు.జనాభా దామాషా ప్రకారం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నామని వెల్లడి. ఇందిరమ్మ ఇళ్లలో 31 శాతం దళితులకు, 17 శాతం ఎస్టీలకు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి 12వ తరగతి వరకు అల్పాహారం అందిస్తున్నట్లు వెల్లడి.రాష్ట్రంలో 3.48 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లకు ప్రతి నెల మొదటి వారంలో కాస్మొటిక్ ఛార్జీలు, మెస్ ఛార్జీలు అందించేలా చర్యలు."చదువొక్కటే జీవితాలను మార్చగలదు. అట్టడుగు వర్గాలను చదువు వైపు నడిపించాలి" -- మంత్రి.పిల్లలను చదువుతో పాటు క్రీడల వైపు కూడా ప్రోత్సహించాలని మంత్రి పిలుపు.దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధిని రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి సూచన.ఈ ప్రభుత్వం మీది.. మీ కోసం పనిచేస్తుంది అన్నారు.

ఒకే వేదికపై 5700 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

అన్వేషనేత్రం, హైదరాబాద్:

దేశ చరిత్రలోనే 5700 ఉద్యోగాలు ఒకే రోజు ఒకే వేదికపై అందజేసి చిరస్థాయిగా నిలిచి సరికొత్త రికార్డ్ సృష్టించిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కల్పించిన ఏర్పాట్లు, సౌకర్యాల గురించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి

దళితులపై దాడులను అణచివేసేందుకే నూతల కమిటీలు ఏర్పాటు

మానకొండూరు,అన్వేషనేత్రం :

మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు నూతన కమిటీల విషయంపై పార్టీ బలోపేతంపై రంగారెడ్డి జిల్లా ఇన్చార్జిగా కపిలేశ్వర్ ను నియమించడం జరిగింది.అందులో భాగంగా బాలాపూర్ ఎక్స్ రోడ్ లో రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ నూతన కమిటీల విషయంపై,దేశంలో,రాష్ట్రంలో జరుగుతున్న దళితుల పైన జరుగుతున్న పరిమాణాలను ఏ విధంగా ఎదుర్కోవాలి అనేదానిపై ఇన్చార్జిగా వచ్చిన కపులేశ్వర్ తో కలిసి జిల్లా నాయకులకు దశ చేయడం జరిగింది. ఇన్చార్జి వచ్చిన కపిలేష్ మాట్లాడుతూ జిల్లా నాయకులకు నియోజవర్గ నాయకులకు పార్టీ రుణ నిర్మాణం కమిటీల రూపకల్పన ఏవిధంగా ఉండాలా ఆనే దానిపైన క్లుప్తంగా వివరించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా లో అన్ని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని కమిటీలు పూర్తి అయ్యేవరకు మీతోటే ఉంటాను కలిసి పని చేస్తాను రాష్ట్రంలో కమిటీల నిర్మాణంలో రంగారెడ్డి జిల్లా ప్రథమ స్థానంలో ఉండే విధంగా కలిసి పని చేద్దామని చెప్పడం జరిగింది. రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ నాయకులు, నియోజవర్గాల నాయకులు, డివిజన్ నాయకులు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు దళిత నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ గ్రామ మండల,కమిటీలు ఏర్పాటుకు కార్యాచరణ

అన్వేషనేత్రం,పటాన్ చేరు సెప్టెంబర్ 22:

పటాన్ చేరు నియోజకవర్గ ఇంచార్జ్ కాటా శ్రీవాస్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు కాటా సుధ శ్రీనివాస్ గౌడ్ ని కలవడం జరిగింది.అలాగే వారికి ఎస్సీ సెల్ పట్టణ,మండల,గ్రామ కమిటీల నియామకల గురించి వివరించడమైనది.పటాన్చెరు అసెంబ్లీ నియోజకవర్గ పట్టణ,మండల ,గ్రామ స్థాయి నాయకులతో నియామక ప్రక్రియ గురించి చర్చించారు.పట్టణ, మండల, గ్రామ స్థాయి ఎస్సీ సెల్ కమిటీలను అతి తొందరగా ఎన్నుకోవాలని వారిని కాటా శ్రీవాస్ గౌడ్ అదేశించారు.

ఈరోజు కాంగ్రెస్ పార్టీ బలోపేతాని కృషి చేయాలి అని రాష్ట్ర రథసారథి ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ మన కొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పెల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు

మన రాష్ట్రంలో ఎస్సీ జనాభా అధికంగా ఉన్న అనుమకొండ జిల్లా పార్టీని బలోపేతం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ ఆదేశాల మేరకు

ఆరూరి సాంబయ్య హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గారి అధ్యక్షతన ఈరోజు అనుమకొండలో సమావేశం జరిగింది ఈ సమావేశానికి డాక్టర్ చేపూరి చిరంజీవి గారు జిల్లా ఇన్చార్జి మరియు

కోఆర్డినేటర్లు గుండెపాక ప్రభాకర్ కళ్యాణం చంద్రమౌళి గ్రామ మండల స్థాయిలో పట్టణ స్థాయిలో విస్తృతంగా హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని రాష్ట్ర చైర్మన్ గారి ఆదేశాలు ఇవ్వడం జరిగింది59 కులాలను అన్ని వర్గాలను మహిళలను కూడా కమిటీలో రిక్రూట్మెంట్ చేసుకొని 30 /9 / 2026

రోజు వరకు పూర్తి స్థాయిలో కమిటీలన్నీ కంప్లీట్ చేయవలెను

ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గారు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారి పిలుపుమేరకు

ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ గద్దల రమేష్ గారి ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఉదయం 10:30 గంటలకు ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు మరియు నూతనంగా ఎన్నుకోబడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి లంజపల్లి వెంకట నర్సయ్య గారు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోఆర్డినేటర్ కొండూరు కిరణ్ కుమార్ గారు ముఖ్య అతిథులుగా హాజరైనారు.

ఆ సమావేశంలో మాట్లాడుతూ మన చైర్మన్ గారు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు పిలుపు మేరకు సెప్టెంబర్ 30 వరకు అన్ని జిల్లా కమిటీలు నియోజకవర్గ కమిటీలు మండల కమిటీలు డివిజన్ కమిటీలు విలేజ్ కమిటీలు పూర్తి చేయాలని చెప్పడం జరిగింది ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఏర్పాటు చేసిన సమావేశానికి రావడం జరిగింది ఎట్టి పరిస్థితుల్లో ఈ నెల 30 వరకు నూతన కమిటీలకు అన్ని పూర్తి చేసుకొని గాంధీభవంలో

ఉన్నటువంటి మన ఎసి డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యాలయంలో సబ్మిషన్ చేయవలసిందిగా చెప్పడం జరిగింది ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల నుండి ఇన్చార్జులు హాజరు కావడం జరిగింది.

జిల్లా ఇంచార్జి: నా. వెంకట నర్సయ్య గారు

కో ఆర్డినేటర్: కొండూరు కిరణ్ కుమార్ గారు

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంమూలో ఈ రోజు మండల కాంగ్రెస్ పార్టీ రాజ డిపార్ట్మెంట్ చైర్మెన్ పరికి పవన్ నేతృత్వంలో మండల కమిటీ తో జిల్లా కాంగ్రెస్ పార్టీ రాజ డిపార్ట్మెంట్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ గారు సమావేశమై గ్రామ కమిటీలు పూర్తి గా వేయాలని భవిషత్ కార్యా చరణ త్వరలో నిర్వహించ బోయే వరంగల్ దళిత మహాసభ కు సంబంధిన జన సమీకరణ కు సన్నహక సమావేశంతో తో పాటు దళితులప అంటరాని తనం హేయమైన చర్యగా రాబోయే రోజుల్లో తెరాస కు పుట్టగతులు ఉండవని తెలియ చేయడం జరిగింది.

వరంగల్ జిల్లా దళిత క్రైస్తవ మొదటి సభ కు

మన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ రాజ డిపార్ట్మెంట్ చైర్మెన్ గౌరవ చిలువేరు శ్రీనివాస్ గారిని ముఖ్య అతిథిగా సభకు పెట్టటం మా ఎసి డిపార్ట్మెంట్ కు గర్వకారణం

గణపతి పూజలో పాల్గొన్న...సిడబ్ల్యుసి మెంబర్ గిడుగురాజు రుద్రమరాజు

హైదరాబాద్,అన్వేషనేత్రం:

బాలాపూర్ లో ఉన్న ఆదిదేవుడైన గణపతి పూజ కార్యక్రమంలో పాల్గొన్న సిడబ్ల్యుసి మెంబర్ గిడుగురాజు రుద్రమరాజు,ఏఐసీసీ సెక్రెటరీ సచిన్ సావత్ ,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,పొన్నం ప్రభాకర్ , మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్

కిచెన్నగారి లక్ష్మారెడ్డి, పిసిసి సెక్రెటరీ ఎల్మేటి అమరేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్,మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టీచర్స్ కాలనీలో ఘనంగా అన్నదానం

పాల్వంచ అన్వేషనేత్రం :

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పాల్వంచ పట్టణంలోని టీచర్స్ కాలనీలో పట్టిపల్లి కళ్యాణ్‌రామ్--సరస్వతి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణనాథుడి మండపం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు 1,800 మందికి పైగా భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. భక్తిశ్రద్ధలతో వంటకాలను సిద్ధం చేసి, భక్తులకు ఆప్యాయంగా అన్నప్రసాదాన్ని అందించారు. దీంతో టీచర్స్ కాలనీలో పండుగ సందడి నెలకొంది. కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ దారా చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాపర్తి వెంకటాచారి, కాంగ్రెస్ నాయకులు పారిపత్తి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్వదినాల్లో భక్తులకు అన్నప్రసాదం అందించడం గొప్ప సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. అన్ని దానాల్లో అన్నదానం విశిష్టమైనదని, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవచ్చున్నారు. కళ్యాణ్‌రామ్--సరస్వతి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కమిటీ లీడర్ దినేష్, విజయ, శ్రీదేవి, లలిత, నాని, ఉదయ్, మహేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో అన్నదాన కార్యక్రమం సజావుగా సాగింది. భక్తిశ్రద్ధలు, సేవాభావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం టీచర్స్ కాలనీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఆత్మహత్య కేసులో 4 గురు నిందితుల అరెస్ట్

అన్వేషనేత్రం,కరకగూడెం సెప్టెంబర్ 22 :

కరకగూడెం పోలీస్ అశ్వాపురంపాడు గ్రామ శివారులో ఉన్న ఫారెస్ట్ ప్లాంటేషన్ వద్ద అశ్వాపురంపాడు గ్రామానికి చెందిన వజ్జా భీమరాజు అనే వ్యక్తిని గుర్తుతెలియని దుండగులు కత్తులతో దాడి చేసి మెడ పైన తల పైన విచక్షణారహితంగా గాయపరిచిన వ్యక్తులని అదుపులకు తీసుకొనడం జరిగింది.నిందితుల పేర్లు కోవాసి బాలకృష్ణ,పోడియం విజయ,కోవాసి సంతోష్,పోడియంమంగయ్య, నలుగురు వ్యక్తులు గతంలో వాళ్ల ఊరు పెద్దమనిషి అయినా వెంకటేశ్వర్లు మొదటి ముద్దాయి వాళ్ల నాన్న చంపబడినందుకు అతను చంపిన వ్యక్తి భీమరాజు అని జైలు నుంచి విడుదల కాగానే ఈ నలుగురు మాట్లాడుకుని అతనిని ఫారెస్టుకు పశువుల మేపటానికి వెళ్లగా అతని వెంబడించి కత్తులతో నరికి అక్కడ నుంచి వెళ్ళిపోయినారు.మట్టి నలుగురు నేరస్థుల్ని కరకగూడెం పోలీసు వారు పట్టుకొని వారిని రిమాండ్ కి పంపనైనది.కార్యక్రమంలో ఏడుల్లా బయ్యారం సీఐ వి వెంకటేశ్వరరావు కరక్ గూడెం ఎస్సై పివిఎన్ రావు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

-మాదిగలకు కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి వంటిది

-మాదిగ సామాజిక వర్గంలో బలమైన నాయకుడు డాక్టర్ రామకృష్ణ

-గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు సహాకరించిన రామకృష్ణ!

-నిరుపేదలకు ఉచిత వైద్యం అందిస్తున్న పేదల డాక్టర్!

-కే మ్యాక్స్ ద్వారా ప్రజలకు విద్య,వైద్యం,ఉపాధి కోసం కృషి!

-రామకృష్ణకు అవకాశం ఇస్తే అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం!

-ఎంవివి కన్వీనర్,ప్రజా సంఘాల జెఎసి చైర్మన్ మాదాసి సురేష్...!

హనుమకొండ, అన్వేషనేత్రం:

మాదిగ సామాజిక వర్గానికి చెందిన బలమైన నాయకుడు, మాదిగ హక్కుల దండోరా గౌరవ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నేత, పేదల డాక్టర్ గా పేరుగాంచిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు రాబోయే నల్గొం,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని విద్యావంతుల వేదిక (ఎంవీవీ) కన్వీనర్, ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.మంగళవారం హన్మకొండలో ఆయన మాట్లాడుతూ

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం డాక్టర్ రామకృష్ణ ఎంతో కృషి చేశారని,రామకృష్ణ హాస్పిటల్ ద్వారా నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని

తెలిపారు. అదేవిధంగా కాకతీయ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ (కే మ్యాక్స్) ద్వారా ప్రజలకు విద్య,వైద్యము, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు.మాదిగలకు కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదని, అలాంటి పార్టీలో మాదిగ బిడ్డకు ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే బాధ్యత తమదన్నారు.

కావున పార్టీ అధిష్టానం డాక్టర్ రామకృష్ణకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని, లేదా రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవిని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి అధ్యక్షుడు కలకోటి మహేందర్, దళిత సంఘాల నాయకులు మోరే ఐలయ్య,పోలేపాక రాము, తదితరులు పాల్గొన్నారు.

భారతీయ భాషల ప్రాధాన్యత చాటుతూ... ఘనంగా హిందీ సోషల్ అవుట్ రీచ్ కార్యక్రమం!

పాల్వంచ అన్వేషనేత్రం, సెప్టెంబర్ 22:

స్థానిక స్టార్ చిల్డ్రన్ హై స్కూల్ వేదికగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ (అటానమస్) హిందీ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం 'హిందీ అవుట్ రీచ్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 14న హిందీ భారతదేశానికి రాజభాషగా గుర్తింపు పొందిన చారిత్రక దినాన్ని పురస్కరించుకుని చేపట్టిన ఈ వేడుకకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హిందీ విభాగ అధ్యక్షురాలు డాక్టర్ టి. అరుణ కుమారి ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ హిందీ భారతదేశానికి ఒక జీవనాడి వంటిదని నేటి ఆధునిక ప్రపంచంలో ఈ భాష నేర్చుకోవడం ద్వారా అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసేందుకు వ్యాసరచన హ్యాండ్ రైటింగ్ పుస్తక పఠనం చార్ట్ పెయింటింగ్ ప్రముఖ కవులు మరియు రచయితల పరిచయాలు వంటి విభిన్న పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం హిందీ భాషా ప్రాధాన్యతను తెలియజేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హిందీ భాషా విశిష్టతను చాటుతూ ప్లకార్డులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జి. భాస్కరరావు ప్రిన్సిపాల్ జి. శ్రీనివాసరెడ్డి హిందీ అధ్యాపకురాలు జి. రమాదేవి ఇతర అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతోనే సమగ్ర వ్యక్తిత్వ వికాసం.

క్రీడలు, సాంస్కృతిక రంగాలవైపు దృష్టి సారించాలి.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి.

క్రీడాప్రతిభను ప్రోత్సహిస్తున్న ఎస్జిఏ ఫౌండేషన్.

క్రీడా రంగ అభివృద్ధికి కృషి చేస్తున్నా.

కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.

పాల్వంచ అన్వేషనేత్రం: క్రీడలతోనే మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వంతో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని శ్రీనివాస కాలనీలో శ్యామల గోపాలన్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించిన ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్స్-2026 ముగింపు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే

మాట్లాడుతూ చదువుతో పాటు ఆటలకు కూడా యువత ప్రాధాన్యత ఇవ్వాలని, అప్పుడే సమాజంలో ఆరోగ్యకరమైన పోటీతత్వం పెంపొందుతుందని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని చెప్పారు. స్థానిక స్థాయి నుంచి జాతీయ స్థాయి టోర్నమెంట్లను నిర్వహించడం ద్వారా స్థానిక క్రీడాకారులకు మంచి అనుభవం, గుర్తింపు లభిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లోనూ క్రీడా మౌలిక వసతులు, మైదానాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల వైపు మళ్లేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ కె సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, సీపీఐ జిల్లా కార్యవర్గ అడుసుమిల్లి సాయిబాబా వీసంశెట్టి పూర్ణచంద్రరావు కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు నాయకులు డి సుధాకర్, శనగారపు శ్రీనివాసరావు, గిరి, ఆవుల సతీష్, కాకటి రవీందర్, భూతం కిరణ్, ఉపేందర్ రెడ్డి, ఆదినారాయణ, రామారావు, సంజీవరావు, అల్లి వెంకటేశ్వర్లు, ఫౌండేషన్ నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలి

కురుమల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

హైదరాబాద్,అన్వేషనేత్రం :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం చైర్మన్ ఎగ్గె మల్లేశం,తెలంగాణ రాష్ట్ర రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి గారితో కలిసి ముఖ్యమంత్రిని కలిశారు.ఈ సందర్భంగా కురుమల ఆరాధ్య నాయకుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 100వ జయంతి సందర్భంగా విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరినట్లు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు. అదేవిధంగా కురుమ సామాజిక వర్గం అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రత్యేకంగా కురుమల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు.ఈ అంశాలపై ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటుతో పాటు కురుమల కార్పొరేషన్‌ను తప్పకుండా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు.కురుమ సమాజం అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.

దళితులు, గిరిజనులకు భరోసా

ప్రభుత్వ పథకాలు.. కార్యక్రమాల్లో పెద్దపీట

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ బాధితులకు సత్వర న్యాయం

హైలెవెల్ కమిటీ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

హైదరాబాద్,అన్వేషనేత్రం:

దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని, ఎస్సీ ఎస్టీలపై అణిచివేతను అధిగమించేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పని చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం--1989 అమలుపై రాష్ట్ర స్థాయి ఉన్నత నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్రంలో చట్టం అమలు, నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, న్యాయస్థానాల్లో విచారణ, కేసుల పరిష్కారం, బాధితులకు అందుతున్న ఆర్థిక సహాయం, పునరావాస చర్యలను ముఖ్యమంత్రి సమీక్షించారు. కేసుల విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానాలు, మొబైల్ కోర్టుల పనితీరుతో పాటు చట్టంపై చేపడుతున్న అవగాహన కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 ఫిబ్రవరి 11న అప్పటి ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి ఉన్నత నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరగడం ఇదే తొలిసారి. ఈ సమావేశంలో సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు తోట లక్ష్మీకాంతరావు, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేల్, మట్టా రాగమయి, వెద్మ బొజ్జు, మురళీ నాయక్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ బాబు, ఎస్సీ కమిషన్ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో క్రమంగా అయిదేండ్లలో ఎస్సీ ఎస్టీలపై అట్రాసిటీ కేసులు తగ్గుముఖం పట్టాయని అధికారులు వివరించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో, ప్రధానంగా 73 గ్రామాల్లో ఎక్కువ కేసులు నమోదవుతున్నాయని నివేదించారు. అక్కడ పోలీసు విభాగం ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరముందని తెలిపారు. జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీల మీటింగ్ లు క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం కింద బాధితులకు చెల్లించాల్సిన నష్ట పరిహారాన్ని వెంటనే చెల్లించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. బడ్జెట్ కేటాయింపులతో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేయాలన్నారు. అట్రాసిటీ ఘటనల్లో బాధితుల పట్ల ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందించాలని, వారికి సకాలంలో నష్టపరిహారం, సహాయం, పునరావాసం అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఇటీవల షాబాద్ హత్యల కేసు, తుక్కుగూడలో నర్సుపై హత్యాచారం కేసులను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించి, బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. దళితులు, గిరిజనులు, ఆదివాసీలకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి ప్రభుత్వ పథకం, కార్యక్రమంలో వారికి తగినంత ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. దళితులు, గిరిజనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటినుంచో సొంత బిడ్డల్లా ఆదరించిందని, అందుకే పల్లెపల్లెనా ఇప్పటికీ ఇందిరమ్మను తలుచుకుంటున్నారని చెప్పారు. పేదలకు 25 లక్షల ఎకరాల

అసైన్డ్ భూములకు పట్టాలు అందించిన ఘనత మాజీ ప్రధాని ఇందిరాగాంధీదని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఎస్సీ జనాభా దాదాపు 16 శాతం ఉంటే.. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో 31 శాతం మంది లబ్ధిదారులు ఎస్సీలే ఉన్నారన్నారు. ఎస్టీల జనాభా 10 శాతం ఉంటే, వారికి 17 శాతం ఇండ్లను మంజూరు చేశామని వివరించారు. రాష్ట్రంలోని 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి పన్నెండో తరగతి వరకు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో 3.48 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, దీనివల్ల దళితులు, గిరిజనులు, ఆదివాసీలు సహా పేద కుటుంబాలకు నాణ్యమైన భోజనం అందుతోందన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీల అవసరాలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తోందన్నారు. చదువు ఒక్కటే జీవితాలను మారుస్తుందని.. విద్యతోనే సమాజంలో అసమానతలకు, అణిచివేత రుగ్మతలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పిల్లలను చదువుతో పాటు క్రీడలవైపు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వం మీది. మీ సంక్షేమం, అభివృద్ధి కోసమే పనిచేస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

ఆట

గాయత్రీ , శ్రీకాంత్ లకు అర్జున అవార్డు..

కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మక నేషనల్ స్పోర్ట్స్ అవార్డ్స్ 2025 జాబితాను మంగళవారం అధికారికంగా ప్రకటించింది. తెలుగు తేజం, ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ కుమార్తె గాయత్రి, షూటర్ శ్రీకాంత్ లకు ప్రతిష్టాత్మక అర్జున అవార్డు దక్కింది. బ్యాడ్మింటన్ క్రీడాకారిణి అయిన గాయత్రీ, షూటర్ అయిన శ్రీకాంత్.. సాధించిన ఘనతలకు మెచ్చి, కేంద్రం ఈ పురస్కారం ప్రకటించింది. వీరితోతోపాటు మొత్తం 17 మంది అథ్లెట్లకు అర్జున అవార్డులు దక్కగా, ఒకరికి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారం లభించింది. అయితే ఈ అవార్డుల ప్రకటనలో అందరినీ ఆశ్చర్యపరిచిన అంశం దేశ అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఒక్కరి పేరు కూడా ఎంపిక కాకపోవడమే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ (రిటైర్డ్) అరుణ్ కుమార్ మిశ్రా నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ ఇచ్చిన సిఫార్సుల ఆధారంగా ప్రభుత్వం ఈ అవార్డులను ఖరారు చేసింది. గత నాలుగేళ్ల కాలంలో అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లకు ఖేల్ రత్న పురస్కారాన్ని అందిస్తుంటారు. 2024 లో చెస్ వరల్డ్ ఛాంపియన్ గుకేశ్ దొమ్మరాజు, ఇండియన్ మెన్స్ హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్, ఒలింపిక్ మెడలిస్ట్ మను భాకర్ లకు ఖేల్ రత్న లభించింది. కానీ 2025 అవార్డుల సైకిల్‌లో ఏ ఒక్క క్రీడాకారుడి పేరును కమిటీ నామినేట్ చేయకపోవడంతో ఈ అత్యున్నత గౌరవ జాబితా ఖాళీగా మిగిలిపోయింది. గత నాలుగేళ్లలో నిలకడైన ప్రతిభ, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ ప్రదర్శించిన వారికి అర్జున అవార్డులను ప్రకటించారు. హైజంపర్ తేజస్విన్ శంకర్, స్ప్రింటర్లు మహమ్మద్ అజ్మల్, ప్రియాంక గోస్వామి, బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్స్ త్రీసా జాలీ, చెస్ గ్రాండ్‌మాస్టర్లు విదిత్ గుజరాతి, దివ్య దేశ్‌ముఖ్, హాకీ స్టార్లు లాల్‌రెమ్‌సియామి, రాజ్‌కుమార్ పాల్, షూటర్ అఖిల్ షెరాన్ ఈ ప్రతిష్టాత్మక అవార్డును దక్కించుకున్నారు. వీరితో పాటు పారా షూటర్ రుద్రాంశ్ ఖండేల్వాల్, పారా అథ్లెట్ ఏక్తా భ్యాన్, రోయింగ్ ప్లేయర్ అరవింద్ సింగ్, బాక్సర్ నరేందర్, కబడ్డీ ప్లేయర్లు సుర్జీత్, పూజ, డెఫ్ షూటర్ ధనుష్ శ్రీకాంత్.. అర్జున అవార్డు గ్రహీతల జాబితాలో నిలిచారు. 1962 ఆసియా క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించిన భారత ఫుట్‌బాల్ టీమ్ సభ్యుడు ఐ. అరుమై నాయగం కు లైఫ్‌టైమ్ కేటగిరీలో అర్జున అవార్డు దక్కింది. కోచ్ లకు ఇచ్చే ద్రోణాచార్య అవార్డుల రెగ్యులర్ కేటగిరీలో అథ్లెటిక్స్ కోచ్ పర్వీర్ సింగ్, బాక్సింగ్ కోచ్ ఛోటే లాల్ యాదవ్, షూటింగ్ కోచ్ నేహా నందకుమార్ చవాన్ ఎంపికయ్యారు.

బుమ్రాను ఎదుర్కొనేందుకు మా వద్ద వ్యూహాలు ఉన్నాయి

ధీమా వ్యక్తం చేసిన ఆఫ్ఘనిస్థాన్ కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్

గాయం నుంచి కోలుకుని తిరిగి జట్టులోకి వస్తున్న టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాను ఎదుర్కోవడానికి తమ వద్ద ప్రత్యేక వ్యూహాలున్నాయని ఆఫ్ఘనిస్థాన్ కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్ ధీమా వ్యక్తం చేశాడు. ఆదివారం (సెప్టెంబరు 13) అరుణ్ జైట్లీ స్టేడియంలో జరగనున్న తొలి టీ20కి ముందు జద్రాన్ మీడియాతో మాట్లాడాడు. బుమ్రా రాకతో భారత బౌలింగ్ విభాగం పటిష్ఠంగా మారినప్పటికీ, అతడిని సమర్థంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశాడు. “జస్ప్రీత్ బుమ్రా ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లలో ఒకడు. నాకు ఇష్టమైన ఫాస్ట్ బౌలర్ కూడా అతడే. అయితే మేం ఏ విషయాన్నీ క్లిష్టంగా మార్చుకోం. అతడి కోసం మా వద్ద మంచి ప్రణాళిక ఉంది. అతడి బౌలింగ్‌ను ఎలా ఎదుర్కోవాలనే దానిపై స్పష్టమైన అవగాహనతో ఉన్నాం. బుమ్రాతో పాటు భారత జట్టుపైనా మెరుగైన ప్రదర్శన చేస్తామని ఆశిస్తున్నాం” అని జద్రాన్ తెలిపాడు. టీమిండియా యువ సంచలనం, లెఫ్ట్ హ్యాండ్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించామని జద్రాన్ వెల్లడించాడు. “ఐపీఎల్‌లో అతడిని ఎదుర్కొన్న మా జట్టు ఆటగాళ్ల నుంచి కీలక సమాచారం సేకరించాం. ఇప్పటికే అతడి వీడియోలను విశ్లేషించాం. సరైన సమయంలో సరైన ప్రణాళికలను అమలు చేయడంపైనే మా దృష్టి ఉంది” అని వివరించాడు. భారత్‌లో ఆడటం తమకు కొత్తేమీ కాదని, ఇక్కడి పరిస్థితులపై సంపూర్ణ అవగాహన ఉందని జద్రాన్ అన్నాడు. “గతంలో టీ20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్‌లతో పాటు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడాం. 2024లో బెంగళూరులో జరిగిన టీ20లో రెండు సూపర్ ఓవర్ల వరకు మ్యాచ్ సాగింది. భారత్‌పై మేం ఎప్పుడూ మెరుగైన క్రికెట్ ఆడాం. అయితే ఇప్పటివరకు వారిపై సిరీస్ గెలవలేదు. ఈసారి ఆ రికార్డును బద్దలు కొట్టి సిరీస్ గెలవడమే మా లక్ష్యం” అని పేర్కొన్నాడు. రషీద్ ఖాన్ నుంచి టీ20 కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించడంపై మాట్లాడుతూ, తమ మధ్య మంచి అవగాహన ఉందని, ఇది జట్టుకు మేలు చేస్తుందని తెలిపాడు. కొత్త కోచ్ రిచర్డ్ పైబస్ మార్గదర్శకత్వంలో జట్టు మరింత మెరుగవుతోందని, గతంలో తాము బలహీనంగా ఉన్న అంశాలపై దృష్టి సారించి మెరుగుపరుచుకుంటున్నామని వివరించాడు. భారత గడ్డపై వారికే ఆతిథ్యమివ్వడం తమ క్రికెట్ చరిత్రలో ఒక అపూర్వ ఘట్టం అని జద్రాన్ అభివర్ణించాడు. కెప్టెన్‌గా ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి, సరైన సమయంలో సరైన నిర్ణయాలు ఎలా తీసుకోవాలనే దానిపై దృష్టి పెడుతున్నానని, ఈ కొత్త బాధ్యతను ఆస్వాదిస్తున్నానని అన్నాడు.

ఇంగ్లాండ్ గడ్డపై పాక్‌కు ఘోర పరాభవం..

ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన మూడో టెస్టులో ఇంగ్లాండ్ జట్టు 8 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో మూడు టెస్టుల సిరీస్‌ను 3–0తో క్లీన్ స్వీప్ చేసి పాకిస్థాన్‌కు ఘోర పరాభవాన్ని మిగిల్చింది. కెప్టెన్‌గా జో రూట్ రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన తర్వాత తొలి సిరీస్‌నే క్లీన్ స్వీప్ చేయడం గమనార్హం. తొలి రెండు టెస్టులతో పోలిస్తే.. మూడో టెస్టులో పాక్ కాస్త పోరాడినా ఓటమిని మాత్రం తప్పించుకోలేకపోయింది. దీంతో నాలుగు రోజుల్లోనే టెస్ట్ మ్యాచ్ ముగిసింది. 130 పరుగుల స్వల్ప లక్ష్యంతో నాలుగో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్‌కు పాకిస్థాన్ పేసర్ మహమ్మద్ అబ్బాస్ షాక్ ఇచ్చాడు. తొలి బంతికే డకెట్‌ను డకౌట్‌గా వెనక్కి పంపిన అబ్బాస్, అదే ఓవర్లో ఎమిలియో గేని కూడా పెవిలియన్ చేర్చాడు. కేవలం 2 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన ఇంగ్లాండ్‌పై పాక్ పైచేయి సాధించినట్లు కనిపించింది. అబ్బాస్ తన కట్టుదిట్టమైన స్పెల్‌తో ఇంగ్లాండ్ బ్యాటర్లను ఒత్తిడిలోకి నెట్టాడు.అయితే కెప్టెన్ జో రూట్, జోర్డాన్ కాక్స్ కలిసి ఇంగ్లాండ్‌ను ఆదుకున్నారు. పాకిస్థాన్ బౌలర్ల దాడిని తట్టుకుంటూ నెమ్మదిగా స్కోరు బోర్డును ముందుకు నడిపారు. ఈ క్రమంలో పాకిస్థాన్ చేసిన పొరపాట్లు రూట్‌కు బాగా కలసివచ్చాయి.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA

త్రివిక్రమ్‌తో మా బంధం బలమైనది

సూర్యదేవర నాగవంశీ వెల్లడి

ఒక బ్యానర్‌లో పనిచేసే వ్యక్తుల మధ్య మంచి అనుబంధం ఏర్పడితే.. అదే బంధం కొనసాగుతుందని, దానికి ప్రత్యేకమైన అగ్రిమెంట్లు అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నాగవంశీ.. నిర్మాతల కాంపౌండ్స్, దర్శకుడు త్రివిక్రమ్‌తో తమ కుటుంబానికి ఉన్న అనుబంధం గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో వారి కుటుంబానికి ఉన్న అనుబంధం గురించి నాగవంశీ మాట్లాడుతూ.. తన బాబాయి (చిన్నబాబు) ఇండస్ట్రీలోకి రావాలని అనుకున్న సమయంలో తొలి సినిమాను త్రివిక్రమ్ దర్శకత్వంలోనే చేయాలని కోరుకున్నారని తెలిపారు. త్రివిక్రమ్ పనితీరు, సినిమాలపై ఆయనకు ఉన్న అభిమానం కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఆ సమయంలో 'జులాయి' సినిమా ప్రారంభమైనప్పటి నుంచి త్రివిక్రమ్‌తో తమ అనుబంధం మరింత బలపడిందని నాగవంశీ పేర్కొన్నారు. 'హారిక అండ్ హాసిని క్రియేషన్స్' అనే బ్యానర్ పేరును కూడా త్రివిక్రమే సూచించారని, ఆ బ్యానర్ లోగోను సైతం ఆయనే డిజైన్ చేశారని వెల్లడించారు. 'అప్పటి నుంచి ఇప్పటివరకు త్రివిక్రమ్ బయట బ్యానర్‌లో సినిమా చేయలేదు. దీనికి ఎలాంటి అగ్రిమెంట్లు లేవు. మా మధ్య ఉన్న రిలేషన్‌షిప్ అలాంటిది. ఒక ఫ్యామిలీలా అయిపోయాం' అని నాగవంశీ చెప్పుకొచ్చారు.

త్రివిక్రమ్ తమ బ్యానర్‌తోనే వరుసగా సినిమాలు చేస్తూ ప్రయాణం కొనసాగిస్తున్న నేపథ్యంలో.. తమ వైపు నుంచి కూడా ఆయనకు ఎక్స్‌క్లూజివిటీ ఇవ్వడం సహజమేనని నాగవంశీ అన్నారు. 'హారిక అండ్ హాసిని క్రియేషన్స్' బ్యానర్‌ను ప్రధానంగా త్రివిక్రమ్ సినిమాల కోసం కొనసాగిస్తున్నట్లు వివరించారు. అయితే త్రివిక్రమ్‌కు ఆ బ్యానర్‌లో వాటా ఉందనే ప్రచారంపై కూడా నాగవంశీ క్లారిటీ ఇచ్చారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్‌లో త్రివిక్రమ్‌కు ఎలాంటి షేర్ లేదని, ఆయనకు రెమ్యునరేషన్ మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. ఆయనకు సంబంధించిన షేర్ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో ఉంటుందని తెలిపారు. అలాగే సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌కు సంబంధించిన ప్రాజెక్టుల్లో త్రివిక్రమ్ కీలకంగా భాగస్వామ్యం అవుతున్నారని, స్క్రిప్టులు, ఇతర సినిమా విషయాల్లో ఆయన సలహాలు కూడా తీసుకుంటామని నాగవంశీ వెల్లడించారు. త్రివిక్రమ్‌తో తమ బంధం కేవలం సినిమాలకు సంబంధించినది మాత్రమే కాదని.. సంవత్సరాలుగా కొనసాగుతున్న అనుబంధమే తమ ప్రయాణానికి కారణమని నాగవంశీ చెప్పుకొచ్చారు.

కొరియన్ కనకరాజుతో హిట్ కొట్టిన వరుణ్ తేజ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌కు గత కొంతకాలంగా హిట్ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కొరియన్ కనకరాజు' వరుణ్ తేజ్‌కు భారీ ఊరటనిచ్చేలా బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ హారర్ కామెడీ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితిక నాయక్ హీరోయిన్‌గా నటించింది. సత్య కీలక పాత్రలో కనిపించారు. విడుదలకు ముందు నుంచే మంచి బజ్‌ను సొంతం చేసుకుంది. తాజా సమాచారం ప్రకారం 'కొరియన్ కనకరాజు' ప్రీమియర్స్, తొలి రోజు కలిపి రూ.10.2 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు చిత్ర బృందం ప్రకటించింది. హారర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కిన సినిమాకు ఇది మంచి ఓపెనింగ్‌గా చెప్పొచ్చు. అంతేకాదు.. వరుణ్ తేజ్ కెరీర్‌లో ఇదే బిగ్గెస్ట్ ఓపెనర్గా నిలిచినట్లు మేకర్స్ వెల్లడించారు. గతంలో వరుణ్ తేజ్‌కు అత్యధిక ఓపెనింగ్ అందించిన 'గద్దలకొండ గణేశ్' సినిమాను 'కొరియన్ కనకరాజు' అధిగమించింది. దీంతో చాలా కాలం తర్వాత వరుణ్ తేజ్ అభిమానుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.దేశీయ మార్కెట్‌తో పాటు ఓవర్సీస్‌లోనూ సినిమా మంచి ఆరంభాన్ని అందుకుంది. ముఖ్యంగా అమెరికాలో ఇప్పటివరకు 1.75 లక్షల డాలర్ల గ్రాస్ సాధించినట్లు సమాచారం.

1 బిలియన్ కలెక్షన్ల క్లబ్‌లో చేరిన ది ఒడిస్సీ

హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన తాజా విజువల్ వండర్ 'ది ఒడిస్సీ' బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. థియేటర్లలో విడుదలైన మూడు వారాల్లోనే ఈ ఫాంటసీ యాక్షన్ డ్రామా ప్రపంచవ్యాప్తంగా 1 బిలియన్ కలెక్షన్ల క్లబ్‌లో (దాదాపు రూ.9,500 కోట్లకు పైగా) అడుగుపెట్టింది. క్రిస్టోఫర్ నోలన్ కెరీర్‌లో 1 బిలియన్ మార్కును అందుకున్న మూడో చిత్రంగా 'ది ఒడిస్సీ' నిలిచింది. అంతకుముందు ఆయన దర్శకత్వం వహించిన 'ది డార్క్ నైట్' (1.008 బిలియన్), 'ది డార్క్ నైట్ రైజెస్' (1.08 బిలియన్) ఈ ఘనత సాధించాయి. గతేడాది వచ్చిన 'ఓపెన్‌హైమర్' ఈ మార్కుకు కాస్త దూరంలో ఆగిపోయింది. కాగా, ఈ వీకెండ్ ముగిసేసరికి 'ది ఒడిస్సీ' నోలన్ కెరీర్‌లోనే అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా నిలవడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒక్క ఐమాక్స్ స్క్రీన్ల నుంచే ఏకంగా 257 మిలియన్ డాలర్ల వసూళ్లు (దాదాపు రూ.2,445 కోట్లు) రావడం విశేషం. త్వరలోనే ఐమాక్స్ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగానూ ఇది నిలవనుంది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434